Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
2-11-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 357

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత



ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, రాజకీయంగా తమకు అనుకూలంగా ఉందిన విపక్ష బిఆర్ఎస్ భావిస్తోంది. దీనిని తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లాలని నిర్ణయించింది. ప్రభుత్వ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా కెటిఆర్ పాదయాత్ర ఆలోచన చేస్తున్నారు.

రైతులను నట్టే ముంచి .. డైవర్షన్ పాలిటిక్స్

వ్యతిరేతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లే ఆలోచన


అవసరమైతే పాదయాత్ర చేస్తామన్న కెటిఆర్

తెలంగాణలో తప్పు చేస్తున్నప్పుడు గుర్తు రాలేదు ఎందుకు?

ఒక్క ఏడాదిలోనే రాష్ట్రానికి జరగాల్సిన నష్టం జరిగిపోయింది

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, రాజకీయంగా తమకు అనుకూలంగా ఉందిన విపక్ష బిఆర్ఎస్ భావిస్తోంది. దీనిని తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లాలని నిర్ణయించింది. ప్రభుత్వ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా కెటిఆర్ పాదయాత్ర ఆలోచన చేస్తున్నారు. అలాగే కార్యకర్తల ఆకాంక్షల మేరకు భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని కేటీఆర్ అన్నారు. ఎక్స్ వేదిగా నిర్వహించిన 'ఆస్క్ కేటీఆర్' క్యాంపెయిన్‌లో యూజర్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. దేశంలోని అనేక పార్టీల నేతలు ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు, పార్టీలను బలోపేతం

- మిగతా 2వ పేజీలో



## ఒక్క అంగుళం భూమిని వదులుకోం

సైనిక దళాన్ని బలోపేతం చేస్తున్నాం

అత్యాధునిక సైనిక జబితాలో చేర్చుతున్నా : ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** భారత్–చైనా సరిహద్దులో బలగాల ఉపసంహరణ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

2లో

## ప్రధాని మంత్రి ఆర్థిక మండలి చైర్మన్ బిబేక్ దెబ్రాయ్ మృతి

ఆర్థిక విధానాల రూపకల్పనలో కీలకపాత్ర

సంతాపం తెలిపిన ప్రధాని మోదీ





## అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

ఇస్రో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ ఇదే

బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు సన్నాహాలు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** భారత అంతరిక్ష సంస్థ ఇస్రో తొలి అనలాగ్ స్పేస్ మిషన్‌ను లద్దాఖ్ లేహ్‌లో ప్రారంభించింది. హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్, ఆకా స్పేస్ స్టూడియో, లడఖ్ విశ్వవిద్యాలయం,

2లో



## సికింద్రాబాద్-పుణే మధ్య వందే భారత్ రైలు

మహారాష్ట్ర ఎన్నికల తర్వాత ప్రారంభమయ్యే అవకాశం

స్లీపర్ సర్వీసును ప్రవేశపెట్టే అంశాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఆ కేటగిరీ అయితే.. కొంత జాప్యం జరిగే చాన్స్



## నేడో, రేపో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు?

కొలిక్కి వచ్చిన కసరత్తు...3 సీట్లకు ముగ్గురేసి చొప్పున జాబితా సిద్ధం

అభ్యర్థుల పేర్లను ఖరారు చేయనున్న జాతీయ ఎన్నికల కమిటీ

హైదరాబాద్: బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఓ కొలిక్కి వచ్చింది. రెండుమూడురోజుల్లో మూడు స్థానాలకు అభ్యర్థులను పార్టీ అధిష్టానం ఖరారు చేయనుంది. ఒక్కో స్థానానికి మూడేసి పేర్లతో జాబితాను రూపొందించి ఢిల్లీలోని జాతీయ ఎన్నికల కమిటీకి పంపించనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ, పట్టభద్రులు, వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలు వచ్చే ఏడాది మార్చి 29తో ఖాళీ కానున్నాయి.

2లో

## మాది మంచి ప్రభుత్వమే.. కానీ మెతక కాదు



2లో

ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ఊరుకునేది లేదు

శాంతిభద్రతల విషయంలో రాజీపడేది లేదు

వైకాపా తీరును సహించే ప్రసక్తి లేదు

షర్మిల రక్షణ కోరితే తప్పకుండా అండగా ఉంటాం

ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ పోతాం

ఏలూరు జిల్లాలో ఉచిత దీపం పథకం ప్రారంభించిన పవన్ కళ్యాణ్

## కాంగ్రెస్ రంగు బయటపడింది: మోదీ

ప్రధానమంత్రి మోదీ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. ఆ పార్టీ అసలు రంగు బయటపడిందని అన్నారు. బడ్జెట్‌కు మించి గ్యారంటీలు ఇవ్వొద్దంటూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున చేసిన వ్యాఖ్యలపై మోదీ స్పందించారు.





## ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కసరత్తులు

నాందేడ్: ఇప్పటికే తెలంగాణా,కర్ణాటక రాష్ట్రాలలో సంచలన విజయాలు నమోదు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్రలోనూ భాగ స్వామ్య పక్షాలతో కలిసి విజయం సాధించి దక్షిణాదిలో బీజేపీ దూకుడుకు ముకుతాడు వేసేందుకు గట్టి ప్రయత్నాలు మొదలు పెట్టింది.



## ఉచితంగా ఇసుక ఇస్తున్న ఎన్డీయే ప్రభుత్వం

నాసిరకం మద్యం అమ్మితే చర్యలు తప్పవు

మహిళలకు ఉచిత దీపంతో మేలు చేయాలన్న సంకల్పం

డబ్బులు కట్టకుండానే సిలిండర్ ఇచ్చేలా ఆలోచన చేస్తున్నాం

అమరావతిని పట్టాలకు ఎక్కించాం..విశాఖను ఆర్థిక రాజధాని చేస్తాం

ఉచిత దీపం పతకం ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**శ్రీకాకుళం (క్రైమ్ మిర్రర్):** ఉచితంగా ఇసుక ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం అని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ఇసుక విషయంలో అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్టు కింద అరెస్టు చేస్తామని కూడా హెచ్చరించారు.. మా హయాంలో నాసిరకం మద్యం ఉండదు. బెల్టు షాపులు ఉండవు. బెల్టు షాపులు పెడితే బెల్టు తీస్తానని కూడా హెచ్చరించారు. కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన ప్రజల కోసం అనునిత్యం కష్టడతాం అని అన్నారు. మహిళలు అన్ని వేళలా ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

2లో




# మాది మంచి ప్రభుత్వమే..కానీ మెతక కాదు

## ఒక్క అంగుళం భూమిని వదులుకోం

(మొదటి పేజీ తరువాయి)

ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతమున్న కేంద్ర ప్రభుత్వం దేశానికి సంబంధించిన ఒక్క అంగుళం భూమి విషయంలో కూడా రాజీపడబోమని ఆయన వ్యాఖ్యానించారు. "21వ శతాబ్దపు అవసరాలను దృష్టిలో ఉంచుకుని మనం మన సైన్యాలను, మన భద్రతా దళాలను ఆధునిక వనరులతో బలోపేతం చేసుకుంటున్నాం. ప్రపంచంలో అత్యాధునిక సైన్యాల జాబితాలో చేర్చుతున్నాం. ఈ ప్రయత్నాలకు ఆధారం రక్షణ రంగంలో స్వావలంబన" అని నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్‌లోని కచ్ఛ్‌లో ఉన్న సర్ క్రీక్ ప్రాంతంలోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, వైమానిక దళ సిబ్బందితో ఇవాళ (గురువారం) ఆయన దీపావళిని జరుపుకున్నారు. "నేడు అభివృద్ధి చెందిన దేశంగా అవతరించడమే లక్ష్యంగా వేగంగా ముందుకు సాగుతున్న వేళ మీరందరూ (సైనికులు) ఈ కలల రక్షకులు" అని మోదీ అన్నారు. కాగా తూర్పు లడఖ్ దగ్గర చైనా-భారత్ బలగాల ఉపసంహరణ ప్రక్రియ దాదాపు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా సరిహద్దు పర్యాటకం జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని, దీని గురించి పెద్దగా చర్చించలేదని మోదీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటిలాగానే ఈ సంవత్సరం కూడా దీపావళి పండగను సైనికుల మధ్య జరుపుకున్నారు. ఇందుకోసం ఆయన ఈ రోజు (గురువారం) గుజరాత్‌లోని కచ్ఛ్‌లో సర్ క్రీక్‌లోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సిబ్బందిని కలిశారు. ఆర్మీ యూనిఫాం ధరించి సైనికులతో గడిపారు. అక్కడున్న సైనికులకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సైనికులకు స్వీట్లు పంచిపెట్టారు.

## ప్రధాని మంత్రి ఆర్థిక మండలి చైర్మన్ బిబేక్ దెబ్రాయ్ మృతి

(మొదటి పేజీ తరువాయి)

**న్యూడిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ప్రముఖ ఆర్థికవేత్త, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక సలహా మండలి చైర్మన్ బిబేక్ దెబ్రాయ్ కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 69. అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 7 గంటలకు ఆయన మరణించినట్లు ఢిల్లీ ఎయిమ్స్ తెలిపింది. దెబ్రాయ్ మరణం పట్ల ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. దెబ్రాయ్.. ఆర్థిక, చరిత్ర, సంస్కృతి, రాజీకాయలు, ఆధ్యాత్మికత వంటి విభిన్న రంగాల్లో ప్రావీణ్యం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. భారత ఆర్థిక విధానాల రూపకల్పనలో ఆయన చెరగని ముద్ర వేశారన్నారు. అంతేకాకుండా ప్రజా విధానానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. పద్మశ్రీ గ్రహీత అయిన దెబ్రాయ్.. భారత ఆర్థిక విధానాలను రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించారు. డెబ్రాయ్ అనేక పుస్తకాలు, పత్రాలు, ప్రముఖ కథనాలను రచించారు. పలు వార్తాపత్రికల్లో బహుళ సంపాదకులుగానూ పనిచేశారు. మహాభారతం, భగవద్గీత, హరివంశం, వేదాలు, వాల్మీకి రామాయణం సహా శాస్త్రీయ సంస్కృతి గ్రంథాలను సంక్షిప్త రూపంలో ఆంగ్లంలోకి అనువదించారు. ఆయన కలకత్తాలోని ప్రెసిడెన్సీ కాలేజీ, పూణెలోని గోఖలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ ఎకనామిక్స్‌కి ఛాన్సలర్‌గా పనిచేశారు. నవంబర్ 2004 నుంచి డిసెంబర్ 2009 వరకు నేషనల్ మ్యానుఫ్యాక్చరింగ్ కాంపిటీటివ్ కౌన్సిల్‌లో సభ్యుడిగా ఉన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికను సిఫార్సు చేసేందుకు జార?ండ్ ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన కమిటీకి ఆయన చైర్మన్‌గానూ వ్యవహరించారు. అతను రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యుడు కూడా. 2014 నుంచి 2015 వరకూ భారతీయ రైల్వేలను పునర్నిర్మించడానికి రైల్వే మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన హైపవర్డ్ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించారు. 5 జనవరి 2015న ఆయన నీతీ ఆయోగ్‌లో శాశ్వత సభ్యునిగా నియమితుడయ్యారు. సెప్టెంబర్ 2017లో దెబ్రాయ్.. ప్రధానమంత్రికి ఆర్థిక సలహా మండలి చైర్మన్‌గా నియమితులయ్యారు.

## సికింద్రాబాద్-పుణే మధ్య వందే భారత్ రైలు

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పుణే మధ్య త్వరలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. గతంలోనే ఈ మార్గాన్ని రైల్వేబోర్డు నోటిఫై చేసినా.. రైల్ రేక్ సిద్ధంగా లేకపోవటంతో ప్రారంభించలేదు. ఈ క్రమంలో త్వరలో ఈ రైలును పట్టాలెక్కించాలని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం మహారాష్ట్రలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో.. అది ముగిశాక ప్రారంభించనున్నట్టు సమాచారం. ప్రస్తుతం ఈ రెండు నగరాల మధ్య శతాబ్ది సర్వీసు కొనసాగుతోంది. అది రోజూ మధ్యాహ్నం సికింద్రాబాద్ నుంచి బయలు దేరుతుంది. వందే భారత్‌ను ఉదయమే బయలుదేరేలా నడిపే అవకాశం ఉందని రైల్వే వర్గాలు చెప్తున్నాయి.వందే భారత్ రైళ్లలో స్లీపర్ కేటగిరీ త్వరలో పట్టాలెక్కబోతోంది. ఇటీవలే నమూనా రైలు సిద్ధమైంది. ఆ రైలు రేక్స్ తయారవుతున్నాయి. ట్రయల్‌రన్ తర్వాత వాటిని ప్రారంభించనున్నారు. ప్రస్తుతానికి దేశవ్యాప్తంగా 16 రూట్లను ఈ రైళ్లకోసం ఖరారు చేశారు. మరిన్ని మార్గాలను కూడా ఎంపిక చేయనున్నారు. సికింద్రాబాద్%-%పుణే మధ్య వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్‌ను నడిపే అంశాన్ని కూడా రైల్వే బోర్డు పరిశీలిస్తోంది.ఈ నగరాల మధ్య ప్రస్తుతమున్న పుణే శతాబ్ది రైలు సికింద్రాబాద్‌లో మధ్యాహ్న సమయంలో ప్రారంభమవుతోంది. కానీ రాత్రివేళ సర్వీసు పెట్టాలన్న డిమాండ్ చాలా కాలం నుంచి ఉంది. ఈ క్రమంలో రాత్రివేళ వందే భారత్ స్లీపర్ సర్వీసును ప్రారంభించి.. ఆ తర్వాత సాధారణ వందే భారత్‌ను శతాబ్ది స్థానంలో ప్రవేశపెట్టాలన్నది రైల్వే యోచన అని సమాచారం.సికింద్రాబాద్%-%నాగ్‌పూర్ మధ్య 20 కోచ్‌లతో వందే భారత్ రైలు సేవలు మొదలైన విషయం తెలిసిందే. అయితే ఈ రెండు నగరాల మధ్య నిత్యం నాలుగు రైళ్లు నడుస్తున్న నేపథ్యంలో వందే భారత్‌కు డిమాండ్ లేకుండా పోయింది.

## కాంగ్రెస్ రంగు బయటపడింది: మోదీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు శుక్రవారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. హామీలు ఇవ్వడమే సులభమే అయినప్పటికీ వాటిని అమలు చేయడం కష్టం, అసాధ్యమన్న సంగతి కాంగ్రెస్‌కు తెలుసని పేర్కొన్నారు. అమలు చేయలేమని తెలిసినప్పటికీ హామీలు, గ్యారంటీల పేరిట ఆ పార్టీ ప్రజలను దగా చేస్తోందని మండిపడ్డారు. కర్ణాటకలో ఒక గ్యారంటీని రద్దు చేయాలని చూస్తు న్నారని ఆక్షేపించారు. కాంగ్రెస్ పాలిత తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా మారిందన్నారు. తెలంగాణలో రుణ మాఫీ కోసం రైతులు ఇప్పటికీ ఎదురుచూస్తున్నారని వివరించారు. కాంగ్రెస్ దుష్ట రాజకీయాలకు పేదలు, రైతులు, యువత, మహిళలు తీవ్రంగా నష్టపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల హరియాణా ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ అబద్ధాలను తిరస్కరించారని గుర్తుచేశారు. కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే అధ్వాన్న పరిపాలనకు, దిగజారిన ఆర్థిక వ్యవస్థకు, వనరుల లూటీకి ఓటు వేసినట్లేనని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని వెల్లడించారు.



(మొదటి పేజీ తరువాయి)

**ఏలూరు,(క్రైమ్ మిర్రర్):** గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు సరిగా అమలు చేయలేదు.. కుటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేసి చూపుతోందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. దీపం పథకం కింద ఏడాదికి 2,684 కోట్లు, ఐదేళ్లకు13,425 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. దీపం ఉచిత సిలిండర్లు కోటి ఎనిమిది లక్షల మందికి ఇవ్వబోతున్నామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఏలూరు జిల్లా ద్వారక తిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీపం పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 14 ఏళ్ల క్రితం ఐఎస్ జగన్నాథపురం ఆలయానికి వచ్చాను.. ఇక్కడ స్వయంభుగా వెలసిన లక్ష్మీనరసింహ స్వామిని ఎప్పుడు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటానని చెప్పారు. లక్ష్మీ నరసింహస్వామి 14 ఏళ్ల పరీక్ష పెట్టాడు.. గతంలో ఎదురైన ఓటమితో జీవితం అంధకారం అయ్యింది.. అలాంటి సమయంలో జనసైనికులతో పాటు ధైర్యం ఇచ్చింది లక్ష్మీనరసింహస్వామి అని పవన్ కళ్యాణ్ అన్నారు. దీపం పథకం కేవలం వంటింట్లో వెలగడానికే కాదు.. పేదల ఆకలి తీర్చడానికి అని తెలిపారు. ఐఎస్ జగన్నాథపురం ఆలయానికి రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని పేర్కొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ పక్కాగా అమలు చేస్తాం.. హామీలు అమలు చేయకపోతే జనసైనికుల ప్రేమ ఎంత బలంగా ఉంటుందో కోపం కూడా అంతే బలంగా ఉంటుందని చెప్పారు. పదవి వచ్చాక పదింతలు ఎక్కువగా కష్టపడే వ్యక్తిని అని అన్నారు. అభిమానులు సినిమా పేర్లు జపించడం కంటే భగవన్నామస్మరణ చేస్తే ఇంకా బాగుంటుంది.. సినిమాలో ఒక సరదా మాత్రమే.. సినిమాలు ఉండాలని అన్నారు. వైసీపీ చేసిన తప్పుడు విధానాల వల్ల వ్యవస్థ పాడయింది.. వైసీపీ ఓడి 11 సీట్లు మిగిలినా వాళ్ళ నోళ్లు మూతపడటం లేదు.. వైసీపీ నేతలకు చింత చచ్చినా పులుపు చావలేదు. వైసీపీకి 11సీట్లువచ్చినా విమర్శలు మానలేదు. మూడు నెలలుగా వైసీపీ నేతలకు నోరు ఎక్కువైంది. ఇది మంచి ప్రభుత్వమే కానీ, మెత్తని ప్రభుత్వం కాదు. మీకు యుద్ధమే కావాలనుకుంటే సిద్ధమే.. కానీ అభివృద్ధికి ఉపయోగపడే యుద్ధం కావాలి. ఆడబిడ్డలకు ఆపద కలిగించినా, చాలా తీవ్రంగా పరిగణిస్తాం. నేరాలు పెరిగాయి, శిక్షలు తగ్గాయి. పోలీసులకు డిజిటల్ క్రైమ్ యాక్టు తీసుకురాబోతున్నాం' అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా చెబుతున్న భవిష్యత్తులో వైసీపీ వాళ్ల నోటి నుంచి ఇంకేమీ రాకుండా చేస్తామని పవన్ కళ్యాణ్ అన్నారు. ఇది మంచి ప్రభుత్వమే కానీ మెతక ప్రభుత్వం కాదని అన్నారు. వైసీపీ వాళ్ళకి యుద్ధమే కావాలంటే యుద్ధమే ఇస్తాం.. గొడవే కావాలంటే అభివృద్ధికి పాటుపడే గొడవ ఇస్తామని పేర్కొన్నారు. ఆడపిల్లల మాన, ప్రాణాలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా చూడటమే లక్ష్యమని తెలిపారు. సోషల్ మీడియాలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని పవన్ సూచించారు. తాము ఎవరికీ అన్యాయంగా ఎదురు తిరగలేదు.. ఆడబిడ్డల గురించి, ఇంటి ఆడపడుచుల గురించి అసభ్యంగా మాట్లాడలేదని పవన్ కళ్యాణ్ అన్నారు. సనాతన ధర్మంపై పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మంపై రకరకాలుగా కొంతమంది మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ నేలపై అందరూ నివసిస్తున్నారని.. తాను అన్ని మతాలను గౌరవిస్తానని స్పష్టం చేశారు. మన సనాతన ధర్మాన్ని, హిందూ దేవాలయాలకు వెళ్లినపుడు కొన్ని విలువలు పాటించాలని సూచించారు. ఐయస్ జగన్నాథపురం లోనే మన సనాతన ధర్మం ప్రపంచానికి దిక్సూచిగా ఉండాలని దీక్ష చేపట్టానని గుర్తుచేశారు. సనాతన ధర్మం ఉంటే తప్ప.. ఈ దేశం నిలబడదని ఉద్ఘాటించారు. హైందవ ధర్మాన్ని, హిందూ ధర్మాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పడితే, సహించేది లేదని పవన్ కళ్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. సనాతన ధర్మ పరిరక్షణ విభాగాన్ని జనసేన పార్టీ తరపున ప్రారంభిస్తున్నామని తెలిపారు.

# ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత

(మొదటి పేజీ తరువాయి)

చేసేందుకు పార్టీ అధ్యక్షులు పాదయాత్రలు చేస్తున్నారు, మీరెప్పుడు చేస్తారని అడిగారు. దీనికి స్పందించిన కేటీఅర్ ఖచ్చితంగా తన పాదయాత్ర ఉంటుందని వెల్లడించారు. దాదాపు గంటన్నపాటు సాగిన ఈ సంభాషణలో కేటీఆర్ అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. కాంగ్రెస్ పాలన తెలంగాణకు ఒక శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ఉద్దేశం ఏమాత్రం లేదు. అందుకే అబద్దాలు, అసత్యాల మీద సమయం గడుపుతూ ప్రజలను మోసం చేస్తున్నది. గత పది నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక్క మంచి కూడా గుర్తుకు రావడం లేదు. అబద్ధపు హామీల మీద ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నుంచి ఇంతకంటే గొప్ప పరిపాలన ఆశించలేం. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ వేధింపులను ప్రారంభించింది. అయితే వీటికి భయపడేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. సన్నవడ్లకు కూడా బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీ బోగస్‌గా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి మద్దతు ధర లేక రైతుబంధు లేక నష్టపోతున్న రైతన్నల తరపున పోరాడుతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పాలన ఫ్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ డీల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. నాలుగేండ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం పోవడం ఖాయమని కేటీఆర్ అన్నారు. అయితే కొత్త ప్రభుత్వానికి ప్రస్తుత సర్కార్ చేసిన నష్టం నుంచి తెరుకొని ముందుకు తీసుకుపోవడం అతిపెద్ద సవాలుగా మారుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనమైందని చెప్పారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం వెనక్కి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆదాయ వనరులు నుంచి మొదలు వ్యవసాయ రంగం, అన్ని రంగాలు తిరోగమనంలో ఉన్నాయన్నారు. నిరుద్యోగిత పెరిగిందన్నారు. తెలంగాణ నుంచి అనేక కంపెనీలు వెనక్కి వెళ్లిపోతున్నాయని చెప్పారు. ఈ అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళికలు ఉన్నాయో ఎవరికీ తెలియడం లేదన్నారు. కాంగ్రెస్ పాలన వలన జరుగుతున్న నష్టాన్ని పూడ్చుకోవడం అప్పుడప్పుడే సాధ్యం కాదు అన్నారు. కాంగ్రెస్ దళారీ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని కేటీఆర్ ఆరోపించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవడం, పంట కొనుగోళ్లపై ఆయన స్పందించారు. వానాకాలం వరికోతలు సాగుతున్నప్పటికీ.. రైతుబంధు, రైతుభరోసా ఊసే లేదని ఆక్షేపించారు. కనీసం పంట కొనుగోలు చేయడం లేదని.. దీంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అకాల వర్షాలకు చాలాచోట్ల కల్లాల్లో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసిందని పేర్కొన్నారు. ఈ సీజన్లో 91 లక్షల 28 వేల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి.. అక్టోబర్ 28 వరకు 913 మంది రైతుల నుంచి కేవలం 7,629 టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారని తెలిపారు. 'రైతన్న అంటే ఎంత నిర్లక్ష్యమో చూడండి' అని వ్యాఖ్యానించారు. దళారులతో కుమ్మక్కైన కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయడం లేదని.. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో మిల్లుల కేటాయింపు జరగలేదని కేటీఆర్ విమర్శించారు. సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపాలో తెలియక ఐకేపీ కేంద్రాల్లోను కొనుగోలు పక్రియ నిలిచిందన్నారు. కనీసం పండించిన చేసిన పంటను కొనుగోలు కూడా చేయడం లేదని.. ఫలితంగా రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు చాలా చోట్ల కల్లాలలో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసి ముద్దయ్యిందని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 91.28 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామన్నారని.. అక్టోబర్‌లో నెలలో 8.16 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని పౌరసరఫరాల శాఖ లక్ష్యంగా పెట్టుకుందని గుర్తు చేశారు. అక్టోబర్ 28 నాటికి వరకు 913 మంది రైతుల నుంచి కేవలం 7,629 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని.. దాన్ని బట్టి రైతన్న అంటే ఎంత నిర్లక్ష్యమో ప్రజలు చూడాలన్నారు. దళారులతో కుమ్మక్కు అయిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదని.. నేటి వరకు పూర్తి స్థాయిలో మిల్లుల కేటాయింపు జరగనేలేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపాలో తెలియక.. ప్రారంభించిన ఐకేపీ కేంద్రాల్లోను కొనుగోలు పక్రియ నిలిచిందన్నారు. రైతులు కల్లాల్లో కన్నీళ్లు పెడుతుంటే... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం డైవర్షన్ పాలిటిక్స్‌లో బిజిబిజీగా ఉన్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు శాపంగా మారిందని ఆయన అన్నారు. ప్రస్తుత పాలన ఫ్రం దిల్లీ, టూ దిల్లీ, ఫర్ దిల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు.

## అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

ఐఐటీ బాంబే, లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సహకారంతో ఈ మిషన్ చేపట్టింది. మిషన్‌లో భాగంగా ఇస్రో లేహ్‌లో ఓ స్పేస్‌ను సృష్టిస్తుంది. ఇందులో మరో గ్రహంలో పరిస్థితులు ఎలా ఉంటాయో అలాగే ఉంటాయి. దాంతో భూమికి దూరంగా ఉన్న ప్రదేశాల్లోని బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఇస్రో సన్నాహాలు చేయనున్నది. ఇస్రో లేహ్‌లో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ మిషన్ ఇదే. అంతరిక్షం, ఏదైనా ఖగోళ వస్తువు తరహాలో వాతావరణం, పర్యావరణాన్ని పోలి ఉంటుంది. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా శాస్త్రవేత్తలు తీర్చిదిద్దుతుంటారు. అందులో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. రాబోయే రోజుల్లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టనున్న విషయం తెలిసిందే. ఇందులో కీలకమైన మిషన్ గగన్‌యాన్. ఇందులో మిషన్‌లో తొలిసారిగా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపబోతున్నది. ఈ పరిస్థితుల్లో అనలాగ్ మిషన్ కీలకంగా మారనున్నది. రాబోయే కాలంలో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. లద్దాఖ్‌లోని వాతావరణ పరిస్థితులు కొంత వరకు చంద్రుడు, మార్స్ పరిస్థితులను పోలి ఉంటాయి. చల్లని, పొడి వాతావరణం, ఎక్కువ ఎత్తు ఉండడంతో ఇక్కడి నుంచి దీర్ఘకాలిక అంతరిక్ష మిషన్ల కోసం సన్నాహాలకు ఉపయుక్తంగా ఉండనున్నది. అనలాగ్ మిషన్‌లో పాల్గొనేవారంతా ఇతర గ్రహాలు, స్పేస్‌షిప్‌ల్లో ఉండే పరిస్థితులు అనుభవిస్తారు. భవిష్యత్‌లో ఇక్కడే అంతరిక్ష యాత్రకు సిద్ధం కానున్నారు.

## ఉచితంగా ఇసుక ఇస్తున్న ఎన్డీయే ప్రభుత్వం

దీపం 2.0లో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈదుపురంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో సీఎం మాట్లాడారు. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలని చెప్పిన విషయం నాకు గుర్తుంది. గ్యాస్ సిలిండర్‌కు మీరు కట్టిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ అయ్యేలా చూస్తాం. సిలిండర్‌కు డబ్బు కట్టే పనిలేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. కట్టెల పొయ్యితో మహిళలు పడిన బాధలు నాకు తెలుసు. దీపం పథకం కింద సిలిండర్ ఇచ్చి మహిళల కష్టాలు తీర్చా. డ్వాక్రా సంఘాలకు మళ్లీ పూర్వ వైభవం తెస్తాం. మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మారుస్తాం అని అన్నారు. 64లక్షల మందికి పింఛను ఇస్తున్న ప్రభుత్వం మనదేనని గుర్తు చేశారు అన్ని రాష్ట్రాల కంటే మనమే ఎక్కువ పింఛను ఇస్తున్నాం అని అన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నా పథకాలు అమలు చేస్తున్నాం. ప్రభుత్వం వద్ద డబ్బు లేదు.. ప్రజలకు అండగా ఉండాలనే మనసుంది. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు అండగా ఉన్నాం. పింఛను మొత్తాన్ని 3 నెలలకు ఒకసారి కూడా తీసుకోవచ్చన్నారు. పింఛను ఎవరు ఆపినా నిలదీయండి.. అది మీ హక్కు. పింఛను డబ్బును ఇంటి వద్దే గౌరవంగా ఇవ్వాలని ఆదేశించామని అన్నారు. ఇకపోతే అమరావతిని మళ్లీ పట్టాలపైకి ఎక్కించామని అన్నారు. అమరావతిని మళ్లీ గాడిలో పెట్టాం. కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించింది. విశాఖను ఆర్థిక రాజధాని చేస్తామన్న హామీని నిలబెట్టుకుంటామని చెప్పారు. పోలవరం కోసం రూ.990 కోట్లతో కొంత్త డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం. ఫేజ్-1 కింద కేంద్రం రూ.12,500 కోట్లు ఇచ్చిందని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు రాజీలేని పోరాటం చేశారు. వైకాపా నేతలు ప్రజాస్వామ్య హద్దులు దాటి ఇబ్బంది పెట్టారు. బాధ్యతగల ప్రజాప్రతినిధిని.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టను, రాజకీయ కక్షసాధింపులకు పోను. నాయకుడు అంటే ప్రజల మనస్సుల్లో అభిమానం ఉండాలి. సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తిని నేను అని బాబు వివరించారు. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడతామని హామీ ఇచ్చాం. ఇప్పటికే రెండు.. మూడు సమావేశాలు జరిగాయి. కేంద్రం డబ్బులు కూడా ఇచ్చింది. రెండో ఫర్నేస్‌లో ఆపరేషన్ ప్రారంభమైంది. విశాఖ రైల్వే జోన్‌కు లైన్ క్లియర్ చేశాం. రేపో.. ఎల్లుండో భూమి పూజ చేస్తాం. టెక్కలి లేదా పలాసలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తాం. మూలపేటలో 10వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు డిసెంబరు లోపు ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు చేశాం. పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. అర్హులైన అందరికీ ఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్లు ఇస్తాం' అని చంద్రబాబు వివరించారు.ఒక్క అవకాశం అంటూ వచ్చి.. జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ధ్వజమెత్తారు. చంద్రబాబు ఇచ్చిన దీపం వెలుగులను వైకాపా ప్రభుత్వం ఆర్పేసిందన్నారు. ఉద్దానం సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సీఎం చంద్రబాబును కోరారు. ఉత్తరాంధ్ర యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తెచ్చి వలసలు అరికడతామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే అశోక్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇకపోతే పథకం శుక్రవారం ప్రారంభమైంది.

# చందానగర్ పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

## డ్రగ్స్ విలువ రూ.18 లక్షలు ఉంటుందన్న పోలీసులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ శివారు చందానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో నార్కోటిక్ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. నిందితుడి నుంచి 155 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.18 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన కృష్ణారామ్ గురువారం హైదరాబాద్‌కు వచ్చాడు. తనతో పాటు ఎండీఎంఏ డ్రగ్స్ తీసుకువచ్చి విక్రయిస్తున్నాడు. పక్కా సమాచారంతో నార్కోటిక్ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు లింగంపల్లి గుల్ మోహర్ పార్క్ వద్ద ఇంట్లో తనిఖీలు చేపట్టారు. మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుని చందానగర్ పోలీసులకు అప్పగించారు. నిందితుడు కృష్ణారామ్‌తో పాటు ఏడుగురిపై కేసు నమోదు చేశారు. మరో ముగ్గురు నిందితుల కోసం గాలిస్తున్నారు. మెయిన్ పెడ్లర్ కృష్ణారామ్‌కు నిందితులు లోదారం రామ్, విక్రమ్ సింగ్, పునిత్, సమీర్ రామ్ సింగ్ డ్రగ్స్ విక్రయాలు జరుపుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైందని చందానగర్ సీఐ పాలవెల్లి తెలిపారు. ఈ కేసులో నిందితులైన సమీర్, లోదా రామ్‌ను చౌటుప్పల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. ఆ ఇద్దరినీ పీటీ వారెంట్‌తో అదుపులో తీసుకొని విచారిస్తామని చెప్పారు. కృష్ణారామ్ స్నేహితుడు రూపారాం డ్రగ్స్ గురించి పోలీసులకు సమాచారం ఇచ్చాడన్నారు. పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం గాలిస్తున్నట్లు సీఐ వివరించారు.



# కాంగ్రెస్ కమిషన్‌లా బిసి కమిషన్

## కమిషన్ విచారణకు హాజరైనా సమయమివ్వలేదు

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శలు

**కరీంనగర్, (క్రైమ్ మిర్రర్):** బీసీ కమిషన్ పనితీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీ కమిషన్ కాంగ్రెస్ కమిషన్‌లా తయారైందని ఆరోపించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కమిషన్‌ను కోరాం. భారాస తప్ప ఇతర పార్టీల నుంచి ఎవరూ రాలేదు. కాంగ్రెస్, భాజపా నేతలు ఎందుకు రాలేదు? కొత్త కమిషన్ వేయాలని కోర్టు చెప్పిన తర్వాత అభిప్రాయ సేకరణ ఎందుకని కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు.స్థానిక సంస్థల రిజర్వేషన్లపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం శుక్రవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన బహిరంగ విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమిషన్ మీద ఉన్న గౌరవంతో ఇక్కడికి వస్తే మాట్లాడేందుకు సమయం కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ నుంచి ఒక్కరు కూడా కమిషన్ ముందుకు రాలేదని, కమిషన్ మీద కాంగ్రెస్‌కు నమ్మకం లేదు కాబట్టే ఎవరు రాలేదని ఎద్దేవా చేశారు. డెడికేటెడ్ కమిషన్‌తోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా ప్రభుత్వం నడుచుకోవాల్నారు. కాగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల ప్రతినిధులు ప్రజలు అభిప్రాయాలు చెప్పేందుకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ విచారణ కొనసాగనున్నది. వచ్చే నెల 13 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో బీసీ కమిషన్ బహిరంగ విచారణ చేపట్టనున్నది.కాంగ్రెస్ నుంచి ఒక్కరు కూడా కరీంనగర్‌లో బీసీ కమిషన్ బహిరంగ విచారణకు రాలేదని భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శించారు. బహిరంగ విచారణలో ఆయనతో పాటు భారాస నేతలు నిరసన తెలిపారు. కమిషన్ మీద కాంగ్రెస్ నేతలకు నమ్మకం లేనందునే ఎవరూ రాలేదన్నారు. 'బీసీ కమిషన్‌కు విలువ లేదని హైకోర్టు చెప్పింది. దాని మీద ఉన్న గౌరవంతో ఇక్కడికి వచ్చాం. కానీ మాకు మాట్లాడటానికి సమయం కూడా ఇవ్వలేదన్నారు.

# మెమోస్ మృతి కేసులో ఆరుగురి అరెస్ట్

## కల్తీ పదార్థాలే కారణమని గుర్తింపు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మెమోస్ తిని ఓ గృహిణి చనిపోయిన కేసులో పోలీసులు ఆరుగురుని అరెస్టు చేశారు. హైదరాబాద్ చింతల్ బస్తీలో మెమోస్ తయారు చేస్తున్న అల్మాస్‌ను అరెస్టు చేశారు. అస్వస్థతకు కలుషితమైన మోమోస్ కారణమా.. లేక అందులో వినియోగించిన మయోనైస్ కారణమా అనేది నివేదిక వచ్చాక తెలుస్తుందని అధికారులు వివరించారు. మరోవైపు.. కలుషిత మోమోస్ కేసులో బంజారాహిల్స్ పోలీసులు మరో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరంతా ఢిల్లీ మోమోస్ నుంచి ఆహార పదార్థాలను కొనుగోలు చేసి.. సంతల్లో విక్రయిస్తుంటారని పోలీసులు వివరించారు. బీహార్ నుంచి వచ్చిన అల్మాస్.. చింతల బస్తీలో మెమోస్ తయారు చేస్తున్నాడు. మెమోస్ తయారీకి నాసిరకం పదార్థాలు వాడడంతో ప్రమాదం సంభవించిందని గుర్తించారు. నాసిరకంతో పాటు అపరిశుభ్రత విష పదార్థంగా మెమోస్ మారింది. బంజారా హిల్స్‌లో వారాంతపు సంతలో పెట్టిన మెమోస్‌ను రేష్మ బేగం అనే మహిళ తిన్న వెంటనే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. ఆసుపత్రికి తరలించే లోపే ఆమె చనిపోయింది.కలుషిత మోమోస్ కారణంగా రేష్మ మృతి చెందగా.. మరో 50 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. మూడు రోజుల క్రితం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 110 మోమోస్ తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి, తనిఖీ చేపట్టారు. అనుమతులు లేకుండా.. నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో మోమోస్‌ను తయారు చేస్తున్నట్లు గుర్తించారు. పురుగులు పట్టిన మైదా పిండి, కాలం చెల్లిన ముడిపదార్థాలను మోమోస్ తయారీకి వినియోగిస్తున్నట్లు నిర్ధారించారు. కొన్ని తయారీ కేంద్రాల్లో అపరిశుభ్రత, డ్రైనేజీ ఓవర్‌ఫ్లో వంటి పరిస్థితులను గుర్తించారు. 69 కేంద్రాల్లో మోమోస్ నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. ల్యాబ్ నుంచి నివేదిక వచ్చాక.. సంబంధిత మోమోస్ తయారీ కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ ఎస్.పంకజ వెల్లడించారు.

# వికారాబాద్ జిల్లాలో దారుణ ఘటన

## మైనర్ బాలికపై నలుగురు మైనర్ల లైంగికదాడి

**వికారాబాద్, (క్రైమ్ మిర్రర్):** వికారాబాద్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఎనిమిదో తరగతి చదవుతున్న 13 ఏళ్ల బాలికపై 4గురు మైనర్లు లైంగిక దాడికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా దోమ పోలిస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ముబావంగా ఉన్న బాలికను తల్లిదండ్రులు ప్రశ్నించడంతో జరిగిన ఘోరాన్ని వివరించింది. దీంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నలుగురు మైనర్లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.

# గురుకుల విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు

## 40శాతం డైట్ కాస్మోటిక్ ఛార్జీల పెంపు

## గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదు

## మీడియా సమావేశంలో మంత్రి సీతక్క వెల్లడి



హైదరాబాద్,నవంబర్1(ఆర్ఎన్ఎ): తెలంగాణలో గురుకులాలకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెరిగాయి. 40శాతం మేర పెంచినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఎన్నడు లేని విధంగా హాస్టల్, గురుకుల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ 40శాతం పెంచారని గుర్తుచేశారు. శుక్రవారం సచివాలయంలో మంత్రి సీతక్క మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు 40శాతం చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పెంచిన చార్జీలు అందుకుబోతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విద్యార్థులకు అసలైన దీపావళి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు.ఇక హాస్టల్ విద్యార్థులు అర్ధాకలితో అవస్థలు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. పెంచిన చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లది, హాస్టల్ సిబ్బందిది అని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.డైట్ చార్జీలు ఏడేళ్లుగా, కాస్మోటిక్ చార్జీలు గత 16 సంవత్సరాలుగా పెరగలేదని అన్నారు. ఏడు సంవత్సరాల క్రితం డైట్ చార్జీలు కొంచెం పెంచి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుందని మంత్రి సీతక్క మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో విద్యా వ్యవస్థ నాశనమైందని మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క విమర్శలు చేశారు. విద్యా శాఖకు కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. విద్యార్థుల బాధలు తెలిసిన రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు. ఏడేళ్లుగా ధరలు విపరీతంగా పెరిగాయని.. అందుకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ ఛార్జీలు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోవడంతో పిల్లలు అర్ధాకలితో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు కేసీఆర్ అధికారంలో ఉండి టాయిలెట్స్ కట్టలేదని..తాగునీరు, మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. ఈ సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన కోసం ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి సీతక్క అన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ది జరగనుందని వివరించారు.పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టాలని పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు.

# జన్వాడ ఫామ్‌మౌజ్ కేసు

## చేవెళ్ల ఎక్సైజ్ విచారణకు రాజ్‌పాకాల హాజరు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో కాకరేపిన జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు దూకుడు పెంచారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఆధారాలు సేకరించిన చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగానే జన్వాడ ఫామ్ హౌస్ కేసులో కీలక నిందితులైన కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిలను శుక్రవారం చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు విచారిస్తున్నారు. రాజ్ పాకాల ఇంట్లో జరిగిన పార్టీలో డ్రగ్స్ కోణాలపై అరా తీస్తున్న పోలీసులు.. మరోవైపు విజయ్ మద్దూరి ఫోన్?కు సంబంధించి ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో ఇది వరకే మోకిలా పోలీసులు రాజ్ పాకాలను, విజయ్ మద్దూరి విడివిడిగా దర్యాప్తు చేశారు. దీనికి కొనసాగింపుగా శుక్రవారం చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు నిందితులను విచారిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడ పరిధిలో అక్టోబర్ 26న కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలకు చెందిన ఫామ్‌హౌస్‌లో పార్టీ జరిగింది. అనుమతి లేకుండా పార్టీ నిర్వహించడంతో పాటు ఫారిన్?లిక్కర్?వాడినందుకు ఎక్సైజ్ యాక్ట్ కింద కూడా కేసు ÷ల్?చేశారు. ఫామ్?హౌస్?లో నిర్వహించిన సోదాల్లో 12 ఫారిన్ లిక్కర్ బాటిల్స్.. ఢిల్లీ, మహారాష్ట్రకు చెందిన రెండు నాన్ డ్యూటీ లిక్కర్ బాటిల్స్.. 11 కేఎఫ్ బీర్లు.. 7.35 లీటర్ల టీజీ ఐఎంఎఫ్ఎల్ బాటిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు పెద్ద మొత్తంలో క్యాసినో కాయిన్స్, ప్లేయింగ్ కార్డ్స్ సీజ్ చేశారు. పార్టీలో 22 మంది పురుషులు,18 మంది మహిళలతో పాటు ఐదుగురు పిల్లలున్నట్టు పోలీసులు గుర్తించారు. 22 మందికి డ్రగ్స్?ర్యాపిడ్ టెస్ట్‌లు చేయగా ప్రముఖ వ్యాపారి విజయ్ మద్దూరి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధారణయింది. ఎన్?డీపీఎస్?యాక్ట్ కింద కేటీఆర్? బామ్మర్ది రాజ్ పాకాల (50), విజయ్? మద్దూరి (55), ఫామ్?హౌస్?మేనేజర్? కార్తీక్?(30)పై మోకిలా పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో ఏ1గా రాజ్?పాకాల, ఏ2గా విజయ్?మద్దూరి, ఏ3గా కార్తీక్?ను చేర్చారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ పాకాల స్వయాన కేటీఆర్ బామ్మర్ది కావడంతో జన్వాడ ఫామ్ హౌస్ కేసు పొలిటికల్ టర్న్ తీసుకుంది. దీంతో పోలీసులు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని విచారణ ముమ్మరం చేశారు.

# పలు ఆలయాల్లో చోరీలు

**వరంగల్, (క్రైమ్ మిర్రర్):** వరంగల్ జిల్లాలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఆలయాలే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడ్డారు. వర్ధన్నపేటలోని కోనారెడ్డి చెరువు వద్ద ఉన్న దుర్గమ్మ, పెద్దమ్మ ఆలయాల్లో చోరీకి పాల్పడ్డారు. దుండగులు అమ్మవారి నగలు అపరించుకుపోయారు. ఆలయాల్లోని హుండీలు పగులగొట్టి నగదు ఎత్తుకెళ్లారు. అలాగే ఆలయాల పక్కనే ఉన్న ఓ మిల్లులో కూడా నగదు ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి విరాలు తెలియాల్సి ఉంది.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టివేత

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టులో శుక్రవారం భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. దాదాపు రూ.7 కోట్ల విలువ చేసే మాదక ద్రవ్యాలను డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు ప్రయాణికులను అరెస్ట్ చేశారు.



గురువారం దీపావళి పండుగ రోజు బ్యాంకాక్ నుండి డ్రగ్స్ స్మగ్లింగ్ జరుగుతోందని ఇంటలిజెన్స్ అధికారులు ఎయిర్ పోర్టు డీఆర్ఐ అధికారులకు సమాచారం అందించారు. ఇంజలిజెన్స్ సూచన మేరకు అప్రమత్తమైన డీఆర్ఐ అధికారులు ఎయిర్ పోర్టులో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనే బ్యాంకాక్ నుండి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వచ్చిన ఇద్దరు ప్రయాణికులపై అనుమానం రావడంతో వారిని అడ్డుకుని అధికారులు సోదాలు చేశారు. వారి చెక్-ఇన్ లగేజీని తనిఖీ చేయగా.. 13 ప్యాకెట్లలో గంజాయికి సంబంధించిన హైడ్రోపోనిక్ డ్రగ్స్?ను గుర్తించారు. నిందితుల నుండి 7.096 కిలోల హైడ్రోపోనిక్ డ్రగ్?ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్ స్లగ్మింగ్ చేస్తోన్న ఇద్దరిపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం ఇద్దరిని జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేశారు.

# ఉద్యోగులు సమయపాలన పాటించాల్సిందే: కలెక్టర్

**భువనగిరి, (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి కొత్త కలెక్టర్ హనుమంతరావు దూకుడు ప్రదర్శించారు. ఆలేరు స్పెషల్ ఆఫీసర్ విధులకు హాజరుకాకపోవడంతో అతడికి కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సమయ పాలన పాటించని ఆలేరు పిహెచ్ సి వైద్య సిబ్బందిపై వేటు వేశారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. తనిఖీలతో ఉద్యోగుల్లో వణుకు పుట్టించారు.

# టిజి ఆర్టీసీ మరో కీలక నిర్ణయం

## కార్గో సేవల విస్తరణపై దృష్టి

## పార్శిళ్లు నేరుగా ఇంటికి చేర్చనున్నట్లు ప్రకటన

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ మరో కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ నిర్వహిస్తున్న కార్గో సేవల ద్వారా బుక్ చేసుకున్న పార్సిళ్లను నేరుగా హోమ్ డెలివరీ చేయాలని నిర్ణయంచింది. దీపావళి పండగ సందర్భంగా అక్టోబర్ 31వ తేదీ నుంచి ఈ సేవలను ప్రారంభించింది. ఈ సేవలు రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయని తెలిపింది. అలాగే ఈ సేవల ద్వారా బుక్ చేసుకునే పార్సిళ్లకు కేజీల బట్టి రుసుం వసూల్ చేస్తామని వివరించింది. కేజీ నుంచి ఐదు కేజీల వరకు రూ. 50. అలాగే కేజీ బరువు దాటిన నాటి నుంచి ఐదు కేజీల వరకు రూ. 60. ఐదు కేజీల నుంచి 10 కేజీల వరకు రూ. 65. పది కేజీలపై నుంచి 20 కేజీల వరకు రూ. 70. 20 కేజీలపై నుంచి 30 కేజీల వరకు రూ. 75 వసూల్ చేస్తామని టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. కార్గో సేవలతో టీజీఎస్ఆర్టీసీకి మంచి లాభాలు వచ్చాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాగే ఈ కార్గో సేవల వలే... పార్సిళ్ల సేవలతో హోమ్ డెలివరీ చేస్తే.. సంస్థకు మరింత ఆదాయం వస్తుందని టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. మరోవైపు తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పేరిట మహాలక్ష్మీ పథకం అమలు చేస్తుంది. ఈ పథకం వల్ల సంస్థకు నష్టం వస్తుందనే ప్రచారం ఉన్నా ప్రాచుర్యం పొందింది. ఈ క్రమంలో సంస్థ వివిధ మార్గాల్లో ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. అందులోభాగంగా పార్సిళ్లను హోమ్ డెలివరీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అలాగే వివిధ ప్రాంతాల నుంచి రాత్రి సమయంలో నగరానికి చేరుకునే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి సమస్యలు ఎదుర్కొనే వారు.. 040 69440000, టోల్ ఫ్రీ నెంబర్ 8008432929, 040-30102829 నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు. ఇలా ఫిర్యాదు చేయడం వల్ల ఆ యా మార్గాల్లో రాత్రి వేళ్లలో బస్సుల సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని వివరిస్తున్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

# ఎడిటోరియల్

4
గురువారం
31-10-2024

## ఎడిటోరియల్



# శిలాజ ఇంధనాలతో పెనుముప్పు

### గ్లోబల్ వార్మింగ్‌కు ఇదే కారణం

### ఆందోళనకరంగా ఢిల్లీ వాతావరణ కాలుష్యం

**శిలాజ ఇంధనాల పెరుగుదలతో ప్రపంచానికి పెనుముప్పు తప్పదని ఓ నివేదిక తేల్చింది. బొగ్గు, చమురు, గ్యాస్ వంటి శిలాజ ఇంధనాలను విపరీతంగా వాడుతుండటంతో.. గ్లోబల్ వార్మింగ్ పెరిగిపోతుందని.. దీంతో లక్షలాది మందిప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొంది. దీనికి సంబంధించిన విపరీత పరిణామాల కారణంగా అనేక రకాల నష్టాలు చవిచూస్తున్నాం. భవిష్యత్తులో మరింత తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆ నివేదిక హెచ్చరించింది. ఒక్క భారత్‌లోనే 2 నిమిషాలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారని ఓ నివేదిక ఇప్పటికే వెల్లడించింది.**

ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ వాతావరణ సంస్థ వంటి పలు సంస్థలకు చెందిన నిపుణులు ఈ నివేదనకు రూపొందించారు. ఈ శతాబ్దం చివరి నాటికి గ్లోబల్ వార్మింగ్ 2.7 డిగ్రీల సెల్సియస్ పెరగనుందని నివేదిక తెలిపింది. ఈ శిలాజ ఇంధనాల వాడకం వల్ల ఏర్పడే కాలుష్యం కారణంగా.. లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారని ఆ నివేదిక వెల్లడించింది. శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించడంతో పాటు ఆరోగ్య కార్యక్రమాలపై మరింత దృష్టి పెట్టాలని ప్రపంచ దేశాలకు సూచించారు. శిలాజ ఇంధనాల పెరుగుదలతో ఆహార భద్రత, అంటు వ్యాధుల వ్యాప్తి, అధిక ఉష్ణోగ్రతలు, విద్యుత్ సంక్షోభం, గాలి కాలుష్యం వంటివి పెరుగుతాయని హెచ్చరించింది. మరణాల రేటు కూడా గణనీయంగా పెరుగుతుందని నిపుణులు హెచ్చరించారు. శిలాజ ఇంధనాలకు రాయితీలు ఇవ్వడం తగ్గించాలని సూచించారు. వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని, లేకపోతే వినాశనం తప్పదని చెప్పారు. మరోవైపు ఢిల్లీలో ఎయిర్ పొల్యూషన్ మరోసారి పెరిగింది. పూర్ కేటగిరి నుంచి వెరీ పూర్ కేటగిరికి చేరింది. దీంతో గాలిలో నాణ్యత తగ్గింది. దీపావళి తరువాత నుంచి ఎయిర్ క్వాలిటి తగ్గుతందని అధికారులు చెబుతున్నారు. పొల్యూషన్ కారకాలు వాతావరణంలో పెరిగి పోయాయని వాతావరణ శాఖ అధికారులు అన్నారు. దేశరాజధాని ఢిల్లీలో వరుసగా ఆరు రోజుల తర్వాత మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ కాస్త మెరుగుపడింది. అయినప్పటికీ ప్రమాదకర స్థాయిలోనే కొనసాగుతోంది. కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. మంగళవారం ఉదయం 9 గంటలకు దేశరాజధాని ఢిల్లీలో ఏక్యూఐ 272గా నమోదైంది. అత్యధికంగా ముండకా ప్రాంతంలో ఏక్యూఐ 327 తో అధ్వాన స్థితికి చేరినట్లు తెలిపింది. ఇక ఆనంద్ విహార్‌లో 318, అయా నగర్‌లో 313, వజీర్‌పూర్‌లో 307, పట్‌పర్ గంజ్‌లో 296, ఆర్కేపురంలో 295, రోహిణి ప్రాంతంలో 287, ఓఖ్లాఫేజ్ ? 2 లో 265, ఐటీవో ప్రాంతంలో 261, లోధీ రోడ్డులో 255, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో 247, అరబిందో మార్గ్‌లో 240గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైనట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. ఈ మధ్య ఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళనకరంగా మారుతున్న విషయం తెలిసిందే. గత వారం రోజుల నుంచిదేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. దీపావళి పండుగకు ముందే వాయు నాణ్యత దారుణంగా పడిపోయింది. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగులబెడుతుండడంతో ఢిల్లీలో కాలుష్యం పెరిగింది. దీనికి తోడు పొగమంచు కూడా రాజధాని ప్రాంతాన్ని ఆవహించింది. దీంతో నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అధ్వానస్థితికి చేరినట్లు కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది.

# లోక్‌పాల్ ఏర్పాటు...దర్యాప్తు సంస్థలకు స్వయంప్రతి

దర్యాప్తు సంస్థలంటే ప్రతి ఒక్కరికి భయం ఉండాలి. కానీ ఇప్పుడా భయం లేకుండా పోయింది. ఎందుకంటే రాజకీయ అవినీతికి సంబంధించి ఒక్క కేసులో కూడా దోషులకు శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. దర్యాప్తు సంస్థల నిజాయితీ కూడా లోపించింది. ఏ కేసును కూడా పక్కాగా విచరణ చేసి ధృవీకరించలేకపోతున్నారు. దెబ్బతిన్న దర్యాప్తు సంస్థల ప్రతిష్టను పునరుద్ధరించాలి. అలాగే ప్రజల్లో కోల్పోయిన విశ్వాసాన్ని నిల బెట్టాలి. అంతకన్నా ముఖ్యంగా ప్రజాతంత్ర, రాజ్యాంగ బద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు ఇంతకాలం జరగిన ప్రయత్నాలను ఇకముందు సాగకుండా చూడాలి. రాజ్యాంగ సంస్థలను, జవాబుదారీతనాన్ని, పారదర్శకతను, ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోగలం అన్న నమ్మకాన్ని కల్పించాలి. గతంలో అధికారుల అవినీతి వ్యవహారం కూడా సిబిఐ పరువునే కాకుండా మోడీ ప్రభుత్వ ప్రతిష్టను కూడా మంటకలిపాయి. అందువల్ల ఇలాంటి వ్యవహారాలు ఇక ముందు సాగకుండా మొత్తం వ్యవహారాలను సమీక్షించి దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. నిబద్ధత కలిగిన, నిఖార్సయిన అధికారులను నియమించాలి. ఆయా సంస్థలు ప్రజల్లో విశ్వాసం కోల్పోయే ప్రమాదం లేకుండా జాగ్రత్త పడాలి. రాజకీయాలకు అతీతంగా నడుచుకునేలా చేయాలి. అలా చేస్తేనే రాజకీయ పార్టీలకు కూడా భయం ఉంటుంది. అలాగే కేంద్ర దర్యాప్తు సంస్థల్లో అవినీతి ,అక్రమాలకు తావు లేకుండా స్వతంత్రంగా పసనిచేసుకునేలా చేయాలి. ప్రతిష్టను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ హయాంలో మొదలైన ప్రయత్నాలు మోడీ హయాంలో కూడా కొనసాగుతున్నాయి. చాలా కాలంగా ఇలాంటి నియామకాల కారణంగా సంస్థ ప్రతిష్ట బజారున

లోక్‌పాల్ సంస్థను ఏర్పాటు చేసి దాని ఆధ్వర్యంలో కేసులు దర్యాప్తు చేపట్టడం ద్వారా కేంద్రం తన నిజాయితీని నిరూపించుకోవాలి. రాజకీయ అవినీతి నిర్మూలనకు లోక్‌పాల్ ఒక్కటే శరణ్యం. దీనికి కసరత్తు చేయాలి. ఎవరు అవినీతికి పాల్పడినా లోక్‌పాల్ పరిధిలోకి తీసుకుని రావాలి. ఇప్పటికే ఆయా రాష్ట్రాల సిఎంలు, పలు రాజకీయ పార్టీల నేతలపై జరుగుతున్న దాడులపై ఆరోపణలుఉన్నాయి. బెదిరింపులకు పాల్పడుతున్నారని టిఆర్ఎస్, తృణమూల్, ఆప్ కాంగ్రెస్ తదితర పార్టీలో నిత్యం ఆరోపిస్తున్నాయి. అంతేగాకుండా మా సిబిఐకి బెదరమన్న అల్టిమేటం ఇస్తున్నాయి. ఇలా దర్యాప్తు సంస్థల ప్రతిష్ట దెబ్బతినకుండా, పటిష్టంగా స్వతంత్రగా పనిచేసేలా చేయడం ప్రభుత్వ విధి. అందుకు తగువిధంగా ప్రయత్నాలు చేయాలి.గత దశాబ్ద కాలంలో అంటే మోడీ హయాంలో నమోదైన ఇడి, సిబిఐ కేసుల్లన్నీ నీరుగారి పోతున్నాయి.ఈ కారణంగా చట్టానికి వ్యతిరేకంగా ఏ పని చేసినా శిక్ష తప్పదన్న భయం లేకూండా పోతోంది. అయితే ఇటీవల కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార పార్టీ తన స్వార్థం కోసం వినియోగించుకుటోందన్న భావన ఉంది. బిజెపి దీనిని తనకు అనుకూలంగా మలచుకుందన్న ఆరోపణలు ఉన్నాయి. విపక్ష పార్టీలు పని గట్టుకుని దీనిపై ఆరోపణలు చేస్తూనే ఉన్నాయి. దీనికి తగ్గట్లుగా దర్యాప్తు సంస్థల పనితీరు కూడా ఉంది.నిజానికి దర్యాప్తు సంస్థలను స్వతంత్రంగా పనిచేసుకోనివ్వాలి. సుప్రీంకోర్టు తరహాలో స్వతంత్రంగా దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. నిజాయితీ లేని అధికారుల కారణంగా సిబిఐ లాంటి సంస్థపైనా విమర్శలు వస్తున్నాయి. నిజానికి కేంద్రం ఆధీనంలోని ఇడి,సిబిఐ, విజిలెన్స్, ఐబి, రా వంటి దర్యాప్తు సంస్థలను పటిష్టంగా ఉంచాలి. వాటిని రాజకీయాలకు అతీతంగా పటిష్టం చేయాలి. వాటంతటఅవి సమర్థంగా పని చేసేలా అందులో రాటుదేలిన సమర్థులైన అధికారులను చేర్చాలి. కానీ అలా జరగడం లేదు. కాంగ్రెస్ హయాంలో ఈ సంస్థలను దిగజార్చారు. వాటిని రాజకీయ స్వప్రయోజనాలకు ఉపయోగిం చుకున్నారు. రాజకీయ నాయకుల ప్రమేయలం వల్ల దేశ ప్రతిష్టను దెబ్బతీస్తుందన్న జ్ఞానం అధికారులకు లేకపోవడం దారుణం కాక మరోటి కాదు. దర్యాప్తు సంస్థలు అవినీతి కేంద్రాలుగా మారితే విదీశీయుల దృష్టిలో మనం ఎంతగా పలుచన అవుతామో గమనించడం లేదు. నీతి, నిజాయితీ, నిష్పాక్షికత, విశ్వసనీయతకు మారు

పేరుగా నిలవాల్సిన అత్యున్నత కేంద్ర నేర దర్యాప్తు సంస్థ రాజకీయ ఆశ్రిత పక్షపాతం, అవినీతి, అక్రమాలకు అడ్డాగా మారడం ఆందోళన కలిగిస్తోంది. దేశంలోనే అత్యున్నతమైన ఈ దర్యాప్తు సంస్థలో గతంలో చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు సిబిఐ విశ్వసనీయతనే ప్రశ్నార్థకం చేసాయి. వృత్తి నైపుణ్యం, సామర్థ్యం ప్రాతిపదిక కాకుండా తనకు నచ్చిన వారిని, కళంకితులను ఉన్నత స్థానాల్లోకి చొప్పించి ఈ సంస్థ పడింది. రాజ్యాంగం పైన, రాజ్యాంగ విలువల పైన, పార్లమెంటరీ ప్రజాస్వామ్య సంస్థలపైన వీసమెత్తు కూడా గౌరవం లేని నేతలు ప్రధానులు కావడంతోనే సిబిఐ తాబేదారు సంస్థగా మారింది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దీనిని సంస్కరించడం ద్వారా సిబిఐని ఇతర దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి. ఈ సంస్థలు ఎలాంటి కేసునైనా సమర్థంగా దర్యాప్తు చేయగలగాలి. ఎపిలో కడపకు చెందిన మాజీ ఎంపి వివేకా నందరెడ్డి హత్య కేసులో సిబిఐ దర్యాప్తులో పురోగతి కనిపించడం లేదు. ఈ కేసులో దర్యాప్తు నత్తనడకన జరగడం, హత్యకు గల కారణాలు గుర్తించకపోవడంతో సంస్థ పనితీరుపై అనుమానాలు కలుగుతున్నాయి. కొందరు అధికారుల తీరు కారణంగా కూడా సంస్థ ప్రతిష్ట మసకబారగలదు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హయాం నుంచే పాలకపార్టీ ప్రత్యర్థులను వేధించడానికి సిబిఐని ఒక పావుగా కేంద్రం వాడుకుంటూ వచ్చింది. అధికారంలో ఉన్న పెద్దల కనుసన్నల్లో దర్యాప్తులు సాగుతున్నాయి. రాజకీయ వ్యతిరేకులను లోపలేయడం కోసం మాత్రమే సిబిఐ పనిచేస్తుందా అన్న రీతిలో కేసుల తీరు ఉంటోంది. ఇలా చేయడం అలవాటు చేసుకున్న సిబిఐకి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరింత విమర్శలను మూటగట్టుకుంది. విపక్షాలను వేధించడానకే సిబిఐ పనిచేస్తోందన్న విమర్శలు ఇటీవల ఎక్కువయ్యాయి. ఎందుకంటే కాంగ్రెస్ కంటే భిన్నంగా మోడీ ఉంటారను కున్నా.. ఉండలేక పోతున్నారు.

(ఆధ్యాత్మిక చింతన)

# దీపావళి వేడుకలు అయోధ్య సిద్ధం

### సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్'

### లక్షలాది దీపాలు వెలిగించాలని నిర్ణయం



దీపావళి వేడుకలకు పవిత్ర పుణ్యక్షేత్రం అయోధ్య నగరం ముస్తాబవుతోంది. ఒకేసారి లక్షలాది దీపాలు వెలిగించి ప్రపంచ రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఏటా దీపావళి పర్వదినానికి ముందు రోజు అయోధ్యలోని సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగానే గతేడాది ఏకంగా 25 లక్షల దీపాలు ఒకేసారి వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించింది. అయితే ఈ ఏడాది 28 లక్షల దీపాలతో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాలని యూపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే అక్టోబర్ 30న జరిగే దీపోత్సవ్ వేడుకలకు అయోధ్యా నగరి ముస్తాబవుతోంది. సరయూ నదీ తీరంలో దీపోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 51 ఘాట్‌లలో ఒకేసారి 28 లక్షల దీపాలు వెలిగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 30 వేల మంది వాలంటీర్లు ఈ దీపోత్సవం కార్యక్రమంలో భాగం కానున్నారు. ఇక రామ మందిరం నిర్మాణం తర్వాత తొలి సారి జరుగుతున్న దీపావళి పండుగ కావడంతో ఈ దీపోత్సవాన్ని మరింత అద్భుతంగా నిర్వహించాలని యూపీ సర్కార్ భావిస్తోంది. ఇందులో భాగంగానే రామ మందిర సముదాయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరి స్తున్నారు. బుధవారం సాయంత్రం 6:30 గంటలకు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. సరయూ హారతి ఇస్తారు. అనంతరం నది ఒడ్డున దీపోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

# ఫ్యూచర్ సిటీకి వేగంగా కసరత్తు

### పలు రకాలుగా యంగ్ ఇండియా నమూనాలు ... సిఎం రేవంత్ రెడ్డి కసరత్తు

ఫ్యూటర్ సిటీ పనులకు వేగంగా అడుగులు పడుతున్నాయి. భూసేకరణ,రహదారుల నిర్మణానికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. అలాగే అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన హంగులతో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని నిర్మాణానికి మెగా సంస్థ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో సిఎం రేవంత్ సమక్షంలో ఒప్పందం కూడా జరిగింది. ఈ క్రమంలో ఇక పనులు కూడా వేగం పుంజుకోనున్నాయి. సిఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా దీనిని రూపొందించారు. అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. మెగా కంపెనీ రావడంతో నిర్మాణాలకు సంబంధించి పలు నమూనాలను సర్కారు తయారు చేయించింది. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో యూనివర్సిటీ క్యాంపస్‌ను దేశంలో అందరి దృష్టిని ఆకర్షించేలా నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా నిర్ణయించింది. వీటితోపాటు ఆడిటోరియం, లైబ్రరీ, సువిశాల మైదానం, పార్కింగ్ ఏరియా ఉండేలా ఈ డిజైన్లు రూపొందించారు. సువిశాల ప్రాంగణంలో ఎక్కువ ఖాళీ స్థలం, పచ్చదనం ఉండేలా నమూనాలు తయారు చేయించారు. ఆరు వేల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, వసతి సదుపాయాలు ఉండేలా క్యాంపస్‌లో నిర్మాణాలను చేపట్టనుంది. అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లను అమర్చనున్నారు.వీటితోపాటు విద్యుత్తు వినియోగం తగ్గించేలా.. ఏసీల వాడకం లేకుండా కొన్ని భవనాల్లో గాలి, వెలుతురు ఉండేలా అధునాతన డిజైన్లు రూపొందించారు. స్కిల్స్ యూనివర్సిటీకి శంషాబాద్ విమానాశ్రయంతోపాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి సులభంగా చేరుకునేందుకు వీలుగా కొత్త రహదారి నిర్మించాలని టీజీఐఐసీ, హెచ్ఎండీఏ, రహదారులు భవనాల శాఖల అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) ఎగ్జిట్ 13 రావిర్యాల నుంచి కొంగరకలాన్ మీదుగా



ఆర్కిటెక్ట్ ఇంజినీర్లకు, నిర్మాణ బాధ్యతలు చేపట్టిన మేఘా కంపెనీ ప్రతినిధులకు సూచించారు. నవంబరు 6వ తేదీన పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఎనిమిది నుంచి పది నెలల్లోగా ఈ భవనాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణానికి మేఘా కంపెనీ ఇటీవలే రూ.200 కోట్ల విరాళం అందించింది. అదానీ కంపెనీ సైతం రూ.100 కోట్ల విరాళం అందజేసింది. వీటితోపాటు వివిధ కార్పొరేట్ కంపెనీల భాగస్వామ్యం, విరాళాల ద్వారా సమీకరించిన నిధులతో కార్పస్ ఫండ్‌ను ప్రభుత్వం జమ చేస్తోంది. వీటితో యూనివర్సిటీ నిర్వహణకు భవిష్యత్తులో ఆర్థికపరమైన ఇబ్బంది తలెత్తకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తోంది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట సమీపంలో దాదాపు 57 ఎకరాల విస్తీర్ణంలోని యూనివర్సిటీ స్థలంలో అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌తోపాటు.. అకడమిక్ బ్లాక్, వర్క్ షాప్‌లు, బాలికలు, బాలురకు వేర్వేరుగా వసతి గృహాలు, డైనింగ్ హాల్, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణం చేపట్టాలని మీర్‌ఖాన్‌పేట్.. అక్కడి నుంచి ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి వద్ద రీజనల్ రింగ్‌రోడ్‌ని అనుసంధానం చేస్తూ 40 కిలోమీటర్ల రహదారిని అందుబాటులోకి తీసుకుని రానున్నారు. ఈ రహదారిని ఓఆర్ఆర్‌లా 200 అడుగుల వెడల్పుతో నిర్మించనున్నారు. రావిర్యాల నుంచి ఆకుతోటపల్లి వరకూ ఉన్న మార్గంలో కొన్ని గ్రామాల నుంచి ఈ రహదారి వెళ్లనుండగా.. భూసేకరణపై రెవెన్యూ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మొత్తంగా ఫ్యూటచర్ సిటీలో ఈ వర్సిటీ కీలకం కానుంది.

# వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే

**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును శుక్రవారం హైదరాబాదులోని మంత్రి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా రైతులకు డ్రిప్,స్ప్రింక్లర్స్ పై సబ్సిడీ ఇవ్వాలని మంత్రిని కోరారు. వరి మరియు సోయా కొనుగోలును త్వరగా పూర్తి చేయాలని అదేవిధంగా సోయా ఎకరానికి 8 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుతో పాటు పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ చికోటి మనోజ్ కుమార్ ఉన్నారు. పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారానికి హాజరవ్వాలని మంత్రిని కోరారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ చికోటి మనోజ్ కుమార్ పుష్ప గుచ్ఛాన్ని అందజేసి, మార్కెట్ కమిటీ చైర్మన్ గా తనకు అవకాశం ఇచ్చినందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# గిరిజనుల సమస్యలను పరిష్కరించండి

### నవంబర్ 5, 6న ఖమ్మంలో జరిగే గిరిజన సమ్మేళనం జయప్రదం చేయండి

### తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి: దామరచర్ల:** గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి ప్రతి జిల్లాకు ఐటిడిఏ ఏర్పాటు చేసి గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 5,6 తేదీలలో జరిగే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మిర్యాలగూడ స్థానిక గౌట్ జూనియర్ కళాశాలలో తెలంగాణ గిరిజన సంఘం కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోని సమస్యలు పరిష్కరించాలని అదే విధంగా గిరిజనుల సమస్యలు పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో ఐ టి డి ఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించి భారత రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్లో చేర్చి రాష్ట్రంలో గిరిజనులకు 10



శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఇస్లావత్ సూర్య నాయక్, హుస్సేన్, మౌనిక, రమ్య, కవిత, పార్వతి, సంధ్య, సోనియా, గాయత్రి, జానకి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే పగడ్బందీగా నిర్వహించాలి:కలెక్టర్

**కామారెడ్డి క్రైమ్ మిర్రర్ న్యూస్ :** ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని వాసవి హైస్కూల్ సమీపంలోని వార్డులో జరుగుతున్న ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సర్వే ప్రతి ఇంటిలో నిర్వహించాలని, కుటుంబంలోని ప్రతి ఒక్కరి సమాచారాన్ని సేకరించాలని, ఆ ఇంటిలో సమాచారాన్ని సేకరించిన అనంతరం స్టిక్కర్ను ఇంటికి అంటించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రంగనాథ్ రావు, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సదర్ వేడుకలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో నాదర్గుల్లో నిర్వహించిన సదర్ వేడుకల్లో దున్న రాజుల్ని అందంగా అలంకరించి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, క్యామ మల్లేష్, సత్తయ్య, గోవర్ధన్, కిట్టు యాదవ్, విజయ్ యాదవ్, లడ్డు యాదవ్, రవి యాదవ్, కొండల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


# బంజారా భవనంలో బంజారా హ్యాండ్ క్రాఫ్ట్ మేళ

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి:** నగరం బంజారా భవనం లో దేవరకొండ ప్రాంతానికి చెందిన నేనావత్ శ్రీనివాస్ (యడీ) ఆధ్వర్యంలో నిర్వహించిన బంజారా హ్యాండ్ క్రాఫ్ట్ మేళా ను ఖమ్మం జిల్లా బంజారా పెద్దలు సందర్శించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరించిపోతున్న బంజారా సాంస్కృతి సాంప్రదాయాలు కాపాడే విధంగా బంజారా లు ధరించే వస్త్రాలను ఎటువంటి యంత్రల సహాయం అలాగే మిషన్ కుట్టు లేకుండా బంజారా ఆడబిడ్డలు స్వయంగా వారి చేతులతో తయారు చేసిన పనిముట్లను ఆతరం నుండి ఈతరం వరకు ఉపయోగపడేలా అందుబాటులోకి తీసుకురావడం అభినందించ తగిన విషయం అన్నారు . టుక్రియ , బలియా , బురియ , వారికిడి , బోదులు టోపీలి , హస్లిం , ఒంగిడి వరకు అలాగే మగవారికి తలపాక పట్టెడు అరిసికోహరి , బ్యాగులు , ఇంటి తోరణాలు , బంజారా పిల్లల గాజులు మరి కమ్మలు , చెవి దిద్దులు , చిన్నపిల్లల బట్టలు వంటి నిత్యవసర పరికరాలను అందుబాటులోకి తీసుకు రావడం బంజారా సోదరి సోదరీమణులు గౌరవించదగిన విషయమని అన్నారు . కావున మన బంజారా బిడ్డను ఆదరించి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా బంజారా నాయకులు బానోత్ కిషన్ నాయక్ , బిక్షపతి రాథోడ్ , హెచ్ బి నాయక్ , డిఈ




వెంకట్రామ్ నాయక్ , శివాలాల్ నాయక్ , ధరావత్ రామ్మూర్తి నాయక్ , ఏఓఈ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .





# బోర్లం గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే

**బాన్సువాడ క్రైమ్ మిర్రర్ న్యూస్ :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని బొర్లం గ్రామంలో శుక్రవారం సమగ్ర కుటుంబ సర్వే కొరకు ఇంటింటికి తిరుగుతూ మ్యాపింగ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి సాయికుమార్ మాట్లాడుతూ...మొదటి దశలో ఇంటింటికీ మ్యాపింగ్ చేయడం జరిగిందని, రెండవ దశలో ఇంటింటికి వెళ్లి సమగ్ర వివరాలు నమోదు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది సాయిలు, ఆశా వర్కర్లు, టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ గా బొంగునూరి మహేందర్ రెడ్డి నీయామకం....

### శుభాకాంక్షలు తెలిపిన మమ్మారెడ్డి ప్రేమ కుమార్...

**కూకట్ పల్లి, నవంబర్ 01 (క్రైమ్ మిర్రర్):** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ గా నియమితులైన జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు బొంగునూరి మహేందర్ రెడ్డి ని, జనసేన పార్టీ వ్యవస్థాపక సభ్యురాలు అనుగోలు రంగ శ్రీ నివాసమునకు కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ వెళ్లి వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమములో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు పాల్గొని ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తుంగతుర్తి నియోజకవర్గం బీఎస్పి అధ్యక్షులుగా చిప్పలపెల్లి అమర్ నాథ్



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** తుంగతుర్తి నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులుగా నూతనకల్ మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన చిప్పలపల్లి అమర్ నాద్ ఎన్నికయ్యారు. శుక్రవారం అర్వపల్లి మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గం సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షుడు చెరుకు కిరణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తుంగతూర్తి నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షులుగా ఎన్నికైన చిప్పలపల్లి అమర్నాథ్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం అందించే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని తెలియజేస్తూ ప్రతి గ్రామానికి ప్రతి వాడకు బహుజన సమాజ్ పార్టీని తీసుకెళ్ళి కాన్సీరామ్ ఆశయ సాధన కోసం కృషి చేస్తానని నియోజకవర్గంలో కమిటిల నిర్మాణం సకాలంలో పూర్తి చెసి, రానున్న ఎన్నికల్లో అన్ని గ్రామాల నుండి పోటీ చేయడానికి సంసిద్ధంగా ఉంటామని తెలియజేశారు. ఈనాటి కార్యక్రమంలో జిల్లా బీఎస్పీ అధ్యక్షుడు చెరుకు కిరణ్, జిల్లా ఇంచార్జిలు కొంగరి బాలరాజు, మామిడి స్టాలిన్ అంబేద్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు రావన్, తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు బరపటి ఉపేందర్, సుక్క సురేష్ దారం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త చర్చకు 'కుశ్నపల్లి'

### అఘోరీ మాత స్వగ్రామం పోలీసుల బొందో బస్తు





**క్రైమ్ మిర్రర్, మంచిర్యాల ప్రతినిధి:** రాష్ట్రం లో చర్చనీయాంశం గా తాయారైన అఘోరీ మాత వ్యహారం తెలిసిందే . అఘోరీ మాతని స్వంత ఊరు మంచిర్యాల జిల్లా నెన్నల మండలం కుశ్నపల్లి గ్రామం కావటం తో ఇప్పుడు ఆ ఊరు దేశ వ్యాప్తం గా చర్చకు దారి తీసింది , పోలీసులు ఆమెను తల్లిదండ్రులకు అప్పగించారు. అఘోరీ మాత ఇంటికి చేరిన సమాచారం తెలియడంతో గ్రామస్తులు ఆమెను చూడడానికి ఆసక్తి చూపారు. పరిసర గ్రామాల ప్రజలు కూడా తరలివచ్చారు. పోలీసులు అఘోరీ మాత ఇంటి చుట్టూ పోలీసులు బందోబస్తు గా ఉన్నారు. అటువైపు వెళ్లడానికి అవకాశం లేకుండా పోవడంతో గ్రామస్తులు నిరాశపడ్డారు. దహనం అయిపోతా అని అఘోరీ మాత ప్రకటించిన నేపథ్యంలో ఆమెను పోలీసులు ఇంటికి తరలించారు. శాంతి భద్రతల రీత్యా అఘోరీ మాతను కలిసేందుకు పోలీసులు . కట్టుదిట్ట భద్రత మధ్య అఘోరీమాత కుశ్నపల్లి గ్రామంలోని తన ఇంటిలో ఉంచారు, శుక్రవారం అఘోరి నాగసాధువును చూడడానికి బెల్లంపల్లి పట్టణ చుట్టుపక్కల మండలాల ప్రజలు కృష్ణ పల్లికి తరలివచ్చారు. కాగా అఘోరి మాతను చూసేందుకు పోలీసులు ఆంక్షలు విధించారు.

# మర్పల్లి సంఘటనపై విచారణకు కమిషన్ ఆదేశం..!!

## 7 రోజుల్లో నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఎస్పీని కోరిన కమిషన్...!!

## నివేదిక సకాలంలో ఇవ్వకపోతే వ్యక్తిగతంగా హాజరు కావలసి ఉంటుందని ఆదేశం...!!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** గత నెలలో ఒక గుర్తు తెలియని శవం విషయమై దళిత యువకులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపణపై జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ స్పందించింది. ఈ మేరకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఎస్పీకి నోటీసులు జారీ చేసింది. ఏడు రోజుల్లో దర్యాప్తు లేదా విచారణకు సంబంధించిన సమగ్ర నివేదికను జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ కు అందజేయాలని ఆదేశించింది. సకాలంలో తాము కోరిన నివేదిక అందించని పక్షంలో వ్యక్తిగతంగా కమిషన్ ముందుకు హాజరు కావలసి ఉంటుందని ఆదేశించింది. అక్టోబర్ నెలలో వికారాబాద్ జిల్లా గణపురం పట్లూర్ శివారు లో ఒక గుర్తు తెలియని శవం మర్పల్లి పోలీసులకు దొరికింది. ఒక ఫామ్ హౌస్ యజమాని ఫిర్యాదు మేరకు మర్పల్లి ఎస్సై సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అందులో భాగంగా అనుమానితులుగా భావించిన పట్లూరు గ్రామానికి చెందిన మర్పల్లి నవీన్ కుమార్ తో పాటు మరో దళిత యువకుని తెల్లవారుజామున పోలీసులు అదుపులోకి తీసుకొని వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపణలు వచ్చాయి. మర్పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్న నవీన్ కుమార్ అనే వ్యక్తి పోలీసులు చేతిలో నుంచి తప్పించుకొని పోయి జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ ఆశ్రయించారు. తమపై మర్పల్లి ఎస్సై సురేష్ అకారణంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించి తప్పుడు హత్య కేసు నమోదు చేయాలని ప్రయత్నిస్తున్నారని నిజాన్ని ఒప్పుకోవాలని తమపై థర్డ్ డిగ్రీ ఉపయోగించారని జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ నవీన్ కుమార్ ఫిర్యాదును స్వీకరించి విచారణకు ఆదేశించింది. ఈ మేరకు వికారాబాద్ కలెక్టర్ ఎస్పీకి సమగ్ర నివేదిక నిమిత్తం నోటీసు జారీ చేసింది. ఈ సంఘటన అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటా పోటీగా నిరసనలు వ్యక్తం చేశారు. దళితులపై దాడిని స్పీకర్ కు అంటగడుతూ బి ఆర్ ఎస్ పార్టీ పోలీస్ స్టేషన్ ముట్టడి చేయడానికి ప్రయత్నించింది. తమ నాయకుని పై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టింది. దీంతో అప్పట్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ విషయమై బాధితులు ఎస్సై సురేష్ తీరుపై పోలీసు ఉన్నత అధికారులకు మానవ హక్కుల కమిషన్ కు జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ విచారణకు ఆదేశించింది. పోలీసు ఉన్న అధికారుల విచారణ మానవ హక్కుల కమిషన్ విచారణ ప్రస్తుతం పరిశీలనలో ఉంది. త్వరలోనే ఈ విచారణ కూడా జరుగుతుందని తెలుస్తుంది. జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ దర్యాప్తు విషయమై బాధితుడు మర్పల్లి నవీన్ కుమార్ కు సమాచారాన్ని అందించింది.




# అకాల వర్షాలకారణంగా పంట నష్ట పోయిన రైతులను తక్షణమే అదుకోవాలి

## కొండు బానే ష్,తెలంగాణ రాష్ట్ర,రైతు సంఘం,

**మంచిర్యాల ప్రతినిధి క్రైమ్ మిర్రర్ :** మంచి ర్యాలజిల్లా నెన్నెల మండల కేంద్రంలో మండల కమిటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు,మంచి ర్యాలజిల్లా,కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర, రైతు సంఘం, నాయకుడు కొందు బానేష్ మాట్లాడుతు గత రెండు రోజులుగా కుండ పోతగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈదురు గాలులవాన వలన పంట నేలమట్టం అయింది రైతన్న లు తీవ్రంగా నష్టపోయారని, అప్పులు చేసి వేసిన పంట అర్ధాంత రంగా ప్రకృతి విలయానికి ఆవిరైపోతుంటే దిక్కు తోచని స్థితిలో గుండే పగిలేలా రోదిస్తున్న రైతు కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వము వెంటనే ఆదుకోవాలని పంటనష్టాన్ని వ్యవ సాయ అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని అదేవిధంగా పత్తికి ఎకరాకు 40వేలరూపాయలు వరికి ఎకరకు 20వేల రూపాయలు పెంపుడు జంతువులు మరణిస్తే ఒకదానికి 30వేలరూపాయలు, ఇవ్వాలనిరాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,గంట అనిల్ కుమార్ నేన్నెల మండల రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి,దుర్గం మొండయ్య నెన్నెలగ్రామ రైతు సంఘం కార్యదర్శి,కొండు సాయి




కుమార్,సునార్కర్ లింగయ్య, దుర్గం ఇస్తారి, మిరం పోశం, తాళ్ళ పెల్లి సాగర్, రాంటెంకి దేవయ్య, తాళ్లపల్లి లింగన్న, దుర్గం పోచమ్మ, తాళ్ళ పెల్లి మల్లేష్, దుర్గం రాజం, సునర్కర్ శంకర్, దుర్గం పోచమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# పోషణ ఆరోగ్య విద్య ఎన్ హెచ్ డి ఆరోగ్య దినం !

**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** జగిత్యాల అర్బన్ లోని వంజరివాడ 1 అంగన్వాడీ కేంద్రంలో పోషణ మరియు ఆరోగ్య దినం సిడిపిఓ మమత ఆధ్వర్యంలోనిర్వహించడం జరిగినది. పిల్లల యొక్క బరువులు ఎత్తు జబ్బ చుట్టుకొలత తీసి తల్లులకు పెరుగుదల పర్యవేక్షణ అతి తీవ్ర లోప పోషణ తీవ్ర లోపు పోషణ బాలామృతము మరియు బాలామృతం ప్లస్ గూర్చి తల్లులకు అవగాహన కలిగించి బాలామృతం 6 నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టి హెచ్ ఆర్ పంపిణీ చేయడం జరిగినది పిల్లల హెల్త్ చెకాప్స్ ప్రభుత్వ హాస్పిటల్ లో చేపించవలెనని తల్లులకు అవగాహన కలిగించనైనది ఈ కార్యక్రమంలో సిడిపిఓ మమత అంగన్వాడీ టీచర్ జ్యోతి పిల్లలు తల్లులు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.



# గోదావరి లో ఇద్దరు యువకులు గల్లంతు

**మంచిర్యాల ప్రతినిధి , క్రైమ్ మిర్రర్ :** మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని సుందరశాల గ్రామంలో దీపావళి పండగ సందర్భంగా గోదావరి స్నానానికి వెళ్లి ఇద్దరు విద్యార్థులు గల్లంతయ్యారు. గల్లంతైనవారు కొండ ఆశ్విత్ (19), దాసరి సాయి (16)గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గల్లంతైన వారి కోసం నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. శుక్రవారం సాయంత్రం మృతదేహాలు లభ్యం అయ్యాయి





# ఉద్యోగం ఇప్పిస్తానని మొంసం !

## ఒక్కరి అరెస్ట్ చేసిన గొల్లపల్లి పోలీసులు !

**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల శంకర్రావు పేట గ్రామం నికి చెందిన ఒక మహిళను ఐదు నెలల క్రితం పెద్ద కంపెనీలో పార్ట్ టైం ఉద్యోగం ఇప్పిస్తానని గుర్తుతెలియని వ్యక్తి మాయమాటలు చెప్పి, తనను నమ్మించి తన దగ్గర నుంచి 3,19,000/- రూపాయలను ఆన్లైన్ ద్వారా పంపించుకొని గుర్తు తెలియని వ్యక్తి మోసం చేసినాడు అని , అట్టి మహిళా పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినది. ఎస్పీ అశోక్ కుమార్,ఆదేశాల మేరకు డి. వెంకట రంగారెడ్డి సైబర్ క్రైమ్ డిఎస్పి. డి.రఘు చందర్, జగిత్యాల డిఎస్పి ల పర్యవేక్షణలో ఏ.రాంనర్సింహారెడ్డి సిఐ ధర్మపురి, సీహెచ్.సతీష్, గొల్లపల్లి ఎస్సై , ఆర్ కృష్ణ, ఆర్ఎస్ఐ సైబర్ టీం మరియు పోలీసు సిబ్బంది ఒక టీంగా ఏర్పడి నిందితుని కాల్ డేటా విశ్లేషించి, టెక్నికల్ టీం సహకారంతో నీదితుడు పచిపాల. గౌరీశంకర్ తండ్రి రమణాచారి , 27 సంలు, నివాసం : నిమ్మణపల్లి, అన్నమయ్య జిల్లా అని తెలుసుకొని , అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించరు. నిందితుని అరెస్టు లో తమ వంతు పాత్ర పోషించిన పోలీసు సిబ్బంది నీ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించినారు .

# దీపావళి రోజు వేర్వురు చోట్ల అగ్నిప్రమాదాలు

## సకలంలో మంటలుఅ ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

హైదరాబాద్: భాగ్యనగరంలోని మూడు చోట్ల అగ్ని ప్రమాదాలు జరగడంతో కొంత మేర ఆస్తినష్టం సంభవించింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనల ప్రదేశాలకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సికింద్రాబాద్ మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలోని అర్పీ రోడ్డులోని ఓ గోదాంలో అగ్నిప్రమాదం సంభవించింది. దీపావళి పండుగ నేపథ్యంలో బాణా సంచా కాలుస్తున్న క్రమంలో నిప్పు రవ్వలు గోదాంపై పడడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. రమేష్ ఎలక్ట్రికల్స్‌కు చెందిన గోదాంపైన మంటలు రావడంతో ఒక్కసారిగా స్థానికులు భయాందోళనకు గురయ్యారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. రమేష్ ఎలక్ట్రికల్స్ గోదాం పరిసర ప్రాంతాలలో నివాసాలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది..అగ్ని ప్రమాదంలో గోదాంలోని ఎలక్ట్రిక్ వస్తువులు అగ్నికి ఆహుతవ్వగా కొంతమేర ఆస్తి నష్టం జరిగినట్లు హిమాయత్ నగర్ స్ట్రీట్ నెంబర్ 18లో అగ్నిప్రమాదం జరిగింది. ఓ అపార్ట్‌మెంట్‌లోని నాల్గవ అంతస్తు ప్లాట్‌లో మంటలు చెలరేగాయి. ఉదయం ప్లాట్‌లో పూజలు చేసిన ఇంటి యజమాని బయటకు వెళ్లారు.



# రాష్ట్ర రైతు కమిషన్ నెంబర్ కు సన్మానం

**నూతనకల్(క్రైమ్ మిర్రర్)ా** తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా నియమితులైన చెవిటి వెంకన్న యాదవ్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ ,యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి దేవరకొండ సాయి పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి


**శివశంకర్ రావు భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు**



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 01 : జిల్లా లోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు అన్నారు. ఎన్నికల షెడ్యూల్ తేదీ సమీపిస్తున్నందున ఓటు నమోదు చేసుకోవాలని పట్టభద్రులను ఆయన కోరారు. ఇంకా చాలామంది అభ్యర్థులు తమ ఓటును నమోదు చేసుకోలేదని అన్నారు. 2021 అక్టోబర్ చివరి నాటికి డిగ్రీ పూర్తి చేసుకున్న అభ్యర్థులందరు ఓటు నమోదుకు అర్హులేనని చెప్పారు. గతంలో ఓటు హక్కు ఉన్నవారు కూడ తిరిగి ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ఇట్టి నమోదు ఆన్ లైన్ లో కానీ ఆఫ్ లైన్ లో గాని చేసుకోవచ్చునని తెలిపారు. ఆన్ లైన్ లో నమోదు చేసుకునే అభ్యర్థులు ముందుగా డిగ్రీ మెమో, ప్రొవిజినల్ సర్టిఫికెట్స్, ఆధార్, ఓటర్ ఐడి జిరాక్స్ ల మీద ప్రభుత్వ గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించినచో అట్టి సర్టిఫికెట్ ద్వారా స్కాన్ చేసి నమోదు చేసుకోవచ్చునని సూచించారు. అట్టివారు ఫిజికల్ గా వెరిఫికేషన్ కొరకు ఎమ్మార్వో ఆఫీస్ వెళ్లాల్సిన అవసరం లేదని చెప్పారు. గెజిటెడ్ అధికారి తో అటెస్టేడ్ లేకుండా స్కాన్ చేసినచో ఫిజికల్ వెరిఫికేషన్ కోసము స్థానిక తహసిల్దార్ కార్యాలయం వెళ్ళవలసి ఉంటుందని ఫిజికల్ గా నేరుగా నమోదు చేసుకునే అభ్యర్థులు ఒరిజినల్ చూపించి అక్కడే నమోదు చేసుకోవచ్చని చెప్పారు. ఒకవేళ అటెస్టేషన్ కానీ దరఖాస్తులు ఏవైనా ఉంటే అవి కూడా పరిగణలోకి తీసుకొని బిఎల్ఓ లు తర్వాత వెరిఫికేషన్ వేస్తారని అన్నారు. కావున పట్టబద్రులుఅందరు సకాలంలో ఓటును నమోదు చేసుకోవాలని శంకర్ రావు పిలుపునిచ్చారు.

# గవర్నను కలిసిన బీజేవైఎం నాయకులు

**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను భారతీయ జనతా పార్టీ యువ మోర్చా నాయకులు గురువారం రాజ్ భవన్ లో కలిశారు. దీపావళి పండుగ శుభసందర్భంగా గవర్నకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. గవర్నకు శు భాకాంక్షలు తెలిపిన వారిలో భారతీయ జనతా పార్టీ యువ మోర్చా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కుండే గణేష్,రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ప్రదాన కార్యదర్శి బట్టు రాజమల్లేష్,శంకర్పల్లి బీజేవైఎం మండలాధ్యక్షులు హర్ష నాయక్,మొయినాబాద్ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి చేగూరి ఎల్లేష్ గౌడ్,జగపతి,శంకర్,శ్రవణ్,దినేష్,రాజశేఖర్,కేశవ్,తదితరులున్నారు.






## మార్కెట్లో వన్‌ప్లస్ 13.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

ఖతౌలి స్మార్ట్ ఫోన్ ఇది. 24 జీబీ ర్యామ్ విత్ ఒక టిగా బైట్ స్టోరేజీ కలిగి ఉంటుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.82 అంగుళాల క్వాడ్ హెచ్డీం అమోలెడ్ స్క్రీన్ (1440 %ఇ% 3168 పిక్సెల్స్) కలిగి ఉంటుంది. 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తుంది. 50-మెగా పిక్సెల్ ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ విత్ ట్యూన్డ్ బై హేసిల్ బ్లాడ్ ఉంటుంది. ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 15 బేస్డ్ కలర్ ఓఎస్ 15 వర్షన్ పై పని చేస్తుంది. గ్లోబల్ మార్కెట్లలోకి ఆండ్రాయిడ్ 15 బేస్డ్ ఆక్సిజన్ ఓఎస్ 15 తో పని చేస్తుందని వన్ ప్లస్ తెలిపింది. వన్‌ప్లస్ 13 ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.53,100 (4499 చైనా యువాన్లు), 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.57,900 (4899 చైనా యువాన్లు), 16 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.62,200 (5299 చైనా యువాన్లు), 24 జీబీ ర్యామ్ విత్ ఒక టిగా బైట్ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.70,900 (5999 చైనా యువాన్ల)లకు లభ్యం అవుతుంది. బ్లూ (లెదర్), ఒబ్సిడియన్ (గ్లాస్), వైట్ (గ్లాస్) రంగుల్లో లభిస్తుంది. త్వరలో భారత్‌తోపాటు గ్లోబల్ మార్కెట్లలో ఈ ఫోన్ ఆవిష్కరిస్తామని భావిస్తున్నారు.


# యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్!

తాను తీసుకొచ్చిన ఓ గొప్ప ఆవిష్కరణ పక్కదారిపట్టి మానవాళికి కొత్త కష్టాలను తీసుకొస్తుంటే.. ఏ శాస్త్రవేత్త కూడా భరించలేడు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమమేధ-ఏఐ) పితామహుడు జాఫ్రీ హింటన్ దీనికి మినహాయింపేమీ కాదు. అది 1888వ సంవత్సరం. ఏప్రిల్ పదమూడో తేదీ. ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ తన సోదరుడు మరణించిన బాధలో ఉన్నారు. అంతలో అతని సహాయకుడు ఆరోజు ఫ్రెంచ్ పత్రికలన్నింటినీ పట్టుకొచ్చి చూపించాడు. అందులో 'ప్రజల చావులతో వ్యాపారం చేసిన బిజినెస్‌మ్యాన్ చనిపోయాడు' అని రాసి ఉంది. సోదరుడు చనిపోతే, తాను చనిపోయినట్టు పొరబడిన పత్రికలు అలా రాశాయని తెలుసుకోవడానికి ఆల్‌ఫ్రెడ్‌కు ఎంతో సమయం పట్టలేదు. అయితే, ఆ వార్తల్లోని ఒక్కో అక్షరం చదువుతుంటే అతని కండ్లు చెమ్మగిల్లాయి. 'నిర్మాణ రంగం, గనుల తవ్వకాల కోసమని తాను కనిపెట్టిన డైనమైట్.. చివరకు మానవాళి వినాశనానికి, యుద్ధాలకు కారణమవుతున్నది కదా!' అని అర్థం చేసుకొన్న ఆల్‌ఫ్రెడ్ అప్పుడే ఓ దృఢ నిర్ణయం తీసుకున్నారు. మానవాళికి ఉపయుక్తంగా ఉండే ఆవిష్కరణలకు పురస్కారాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ ప్రైజ్ ప్రారంభం కావడం వెనుక దాగిఉన్న కథ ఇది. సాంకేతిక రంగంలో ఏఐ ఎంతటి సంచలనాలను సృష్టిస్తున్నదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే ఏఐతో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో.. అదేస్థాయిలో ప్రతికూలతలూ ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడి నుంచి సినీ నటుల వరకు ఏఐ డీప్‌ఫేక్‌ల బారినపడి ఇబ్బందులు పడినవారే. ఏఐ కారణంగా లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయారు కూడా. ఏఐ సాంకేతికతలో వస్తున్న నూతన ఒరవడులు 30 కోట్ల ఉద్యోగాలపై ప్రభావం చూపించవచ్చని అంతర్జాతీయ పెట్టుబడుల సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ హెచ్చరించింది.సామాన్యులను ఆదుకోవాలి: ఏఐ కారణంగా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోతుండటంపై ఏఐ పితామహుడు డాక్టర్ జాఫ్రీ హింటన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ రాకతో కంపెనీలు లాభాల బాట పట్టి ధనికులు మరింత సంపన్నులుగా మారుతుండగా.. ఉద్యోగాలు కోల్పోయి సామాన్యులు రోడ్డున పడిపోయే దుస్థితి వాటిల్లుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామం సమాజానికి ఏ మాత్రం మంచిదికాదని హెచ్చరించారు. అందుకే దేశాలన్నీ 'యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్' (యూబీఐ)



పాలసీని తీసుకురావాలని ఆయన నొక్కిచెప్పారు. మానవాళికే ముప్పు: బీబీసీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఏఐ సాంకేతికతపై జాఫ్రీ హింటన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కంపెనీల ఉత్పాదకత పెరిగి తద్వారా దేశాల ఆర్థిక స్థితిగతులు మెరుగవడానికి ఏఐ సాయపడుతుందని తొలుత సంతోషించా. అయితే, ఏఐ సాయంతో కంపెనీల యజమానులు మరింత సంపన్నులుగా మారుతున్నారు. అదే సమయంలో ఉద్యోగులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారు. ఇది సమాజంలో అసమానతలకు కారణమవుతున్నది. వచ్చే 5-20 ఏండ్లలో మొత్తం ఉద్యోగాల్లో సగానికి పైగా ఏఐ సాంకేతికతే ఆక్రమిస్తుంది. ఏఐతో ఉద్యోగాలే కాదు, మానవాళికి కూడా ముప్పు పొంచి ఉన్నది. ఇది మన మేధస్సును దాటుకొని విస్తరించవచ్చు. తనకు తానుగా ఆలోచించే స్థాయికి ఏఐ చేరుకోవచ్చు. అదే జరిగితే, మానవాళి ఉనికే ప్రశ్నార్థకమవుతుంది' అని హింటన్ ఆందోళన వ్యక్తం చేశారు. అప్పుడు నోబెల్.. ఇప్పుడు హింటన్: డైనమైట్ ఆవిష్కరణ ద్వారా ఆయుధాలు, ఆయిల్ తదితర వ్యాపారాలు చేసి విపరీతంగా లాభాలు గడించిన ఆల్‌ఫ్రెడ్ నోబెల్.. చివరకు తన ఆవిష్కరణ మానవాళి ఉనికినే ప్రశ్నార్థకం చేస్తుండటాన్ని చూసి చలించిపోయారు. తన సంపదలో మెజారిటీ భాగాన్ని పక్కన పెట్టిన ఆయన.. దాని మీద వచ్చే వడ్డీని నోబెల్ ప్రైజ్‌ల రూపేణా మానవాళికి అత్యంత మేలు చేసే ఆవిష్కర్తలకు పంచాల్సిందిగా వీలునామా రాశారు. తన ఆవిష్కరణల ద్వారా పురుడుపోసుకొన్న ఏఐ.. మనిషి ఉపాధినే మింగేసే స్థాయికి చేరుకోవడాన్ని భరించలేని హింటన్ ఏఐ వల్ల కలిగే ప్రమాదాలను ప్రపంచానికి తెలియజేయాలని భావిస్తున్నారు. అంతేకాకుండా 'యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్' పాలసీ కోసం యూకే, యూఎస్ ప్రభుత్వాలతో చర్చలు జరుపుతున్నారు.

ఏమిటీ 'యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్'?: దేశంలోని వయోజనులందరికీ ప్రతీనెలా బ్యాంకు ఖాతాలో కనీస మొత్తంలో ప్రభుత్వం డబ్బును జమ చేయాలి. దీన్నే 'యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్ (యూబీఐ)'గా పిలుస్తున్నారు. పనులు చేయడానికి సామర్థ్యం, అర్హతలు ఉన్నప్పటికీ తగిన ఉద్యోగం దొరక్క బతకడానికి సరిపడా జీతం రానివారికి యూబీఐని ఇవ్వాలని డిమాండ్లు పెరుగుతున్నాయి. 'వుయ్ వాంట్ యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్' అంటూ ఏఐ కారణంగా ఉద్యోగాలు పోగొట్టుకొన్న పలువురు ఇప్పటికే ఉద్యమాలు చేస్తున్నారు. అయితే, యూబీఐతో ఉత్పాదకత శక్తి తగ్గిపోతుందని, పనిచేసేవారు కూడా సోమరులుగా మారి దేశాల ఆర్థిక వ్యవస్థలే కుప్పకూలే ప్రమాదం రావొచ్చన్న విమర్శలూ ఉన్నాయి.



## సైబర్ మోసాలను అరికట్టేందుకు
# ట్రాయ్ కొత్త రూల్..!
### జనవరి ఒకటి నుంచి అమలు..!

ఇటీవల కాలం సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. ఓ వైపు టెక్నాలజీ పెరుగుతున్నా.. అందులోని లొసుగులను ఆధారంగా చేసుకొని మోసగాళ్లు జనాన్ని బురిడీ కొట్టిస్తున్నారు. సైబర్ ఫ్రాడ్స్‌ను అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటున్నా.. కొత్త కొత్త పద్ధతుల్లో లూటీలకు పాల్పడుతున్నారు. రోజురోజుకు పెరుగుతున్న నేరాలను కట్టడి చేసేందుకు కేంద్రం ఇటీవల కఠిన చర్యలు చేపట్టింది. ఇటీవల టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆన్‌లైన్ మోసాల నుంచి కాపాడేందుకు సరికొత్త రూల్‌ని ప్రవేశపెట్టింది.బ్యాంకులు, ఈ-కామర్స్ సైట్స్ తదితర ఆర్థిక సంస్థల నుంచి వచ్చే లావాదేవీలు, సర్వీస్ మెసేజ్‌లు ఇంతకు ముందు ఎలాంటి నిబంధనలు లేకుండా పంపేందుకు వీలుండేది. అయితే, ఇలాంటి ఓటీపీ మెసేజ్‌లను ఉపయోగించి ఎక్కువగా మోసాలు జరుగుతున్నాయని ట్రాయ్ పేర్కొంది. వీటిని అరికట్టేందుకు ఆయా మెసేజ్‌లను ఫిల్టర్ చేయాల్సి ఉంటుంది. అయితే, ఈ నిబంధనలు నవంబర్ ఒకటి నుంచి అమలు చేయాలని టెలికం సంస్థలను ట్రాయ్ ఆదేశించింది. కానీ, టెలికం కంపెనీలు మాత్రం నిబంధనలు అమలు చేసేందుకు సిద్ధంగా లేవు. ఈ క్రమంలో గడువును ట్రాయ్ వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలు చేయాలని పేర్కొంది. టెలికం సంస్థలు ఈ రూల్స్‌ని అమలు చేసేందుకు ఆసక్తి చూపించడం లేదు.మెసేజ్‌లను ఫిల్టర్ చేసి పంపే క్రమంలో జరిగే ఆలస్యంతో వినియోగదారుల నుంచి వ్యతిరేకత ఎదురయ్యే అవకాశం ఉందని వ్యాపారవర్గాలు పేర్కొంటున్నాయి. భారతీయ సెల్యులార్ ఆపరేటర్ల సంఘం (%జూూ×%) సైతం ట్రాయ్‌కి కీలక విజ్ఞప్తి చేసింది. సెక్యూరిటీ, సేఫ్టీ కోసమే ఈ రూల్‌ని తీసుకువచ్చినా.. ఇప్పటికిప్పుడు అమలు చేయలేమని.. వెంటనే పొడిగించాలని కోరింది. భారతీయ సెల్యులార్ ఆపరేటర్ల సంఘంలో జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్-ఐడియా తదితర టెలికం కంపెనీలున్నాయి. ఇక స్పామ్ కాల్స్, ఓటీపీ మెసేజ్‌లను ఫిల్టర్ చేసే విధానం ఇక జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్నది.

## ఒక్కసారిగా తగ్గిన ధరలు సంబరపడుతున్న పసిడి ప్రియులు!

ధన త్రయోదశి, దీపావళికి భారీగా పెరిగిన బంగారం ధరలు ఒక్కసారిగా తగ్గుముఖం పట్టాయి. ఈ రోజు (నవంబర్ 1) గోల్డ్ రేటు గరిష్టంగా రూ. 770 తగ్గింది. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో పసిడి ధరల్లో మార్పులు జరిగాయి. ఈ కథనంలో నేటి బంగారం ధరల గురించి మరిన్ని వివరాలు చూసేద్దాం.హైదరాబాద్, విజయవాడలలో మాత్రమే కాకుండా బెంగళూరు, ముంబై, గుంటూరు, ప్రొద్దుటూరు ప్రాంతాల్లో కూడా బంగారం ధరలు తగ్గాయి. దీంతో 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ. 80,560, 22 క్యారెట్ల ధర రూ. 73,850 వద్ద ఉంది. దీన్ని బట్టి చూస్తే నిన్నటి కంటే ఈ రోజు గోల్డ్ ధరలు వరుసగా రూ. 700, రూ. 770 తగ్గింది.తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే కాకుండా.. దేశ రాజధాని నగరంలో కూడా ఈ రోజు 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 700 తగ్గింది.

# జోరుగా ఐఫోన్ల ఎగుమతులు



హైదరాబాద్: టెక్నాలజీ దిగ్గజం ఆపిల్ భారత్ నుంచి ఐఫోన్ల ఎగుమతులను గణనీయంగా పెంచింది. 2024 ఏప్రిల్ -సెప్టెంబర్ కాలంలో సుమారు రూ.50,400 కోట్ల విలువైన ఎగుమతులను సాధించింది. అంత క్రితం ఏడాది ఇదే కాలంతో పోలిస్తే విలువ పరంగా 33 శాతం పెరుగుదలను నమోదు చేయడం విశేషం. చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకుంటూ భారత్‌లో తయారీ సామర్థ్యాలను పెంపొందించడానికి యాపిల్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.ఈ జోరు చూస్తే భారత్ నుంచి విదేశాలకు సరఫరా అయ్యే ఐఫోన్ల విలువ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.1 లక్ష కోట్లు దాటడం ఖాయంగా కనిపిస్తోందని మార్కెట్ వర్గాల అంచనా. 2023%-%24లో కంపెనీ సుమారు రూ.84,000 కోట్ల విలువైన ఎగుమతులను నమోదు చేసింది. ప్రభుత్వ రాయితీలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, దేశంలో సాంకేతిక పురోగతి.. వెరశి కంపెనీ భారత్‌లో తన తయారీ నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తోంది. ముఖ్యంగా బీజింగ్%-%వాషింగ్టన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య చైనాలో తయారీకి సంబంధించిన నష్టాలను తగ్గించడానికి యాపిల్ యొక్క వ్యూహంలో భారత్ కీలక కేంద్రంగా మారింది.

### కీలకంగా యాపిల్..

ప్రధాన మార్కెట్ అయిన యూఎస్‌కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్%-%ఆగస్ట్‌లో రూ.24,192 కోట్ల విలువైన స్మార్ట్‌ఫోన్స్ సరఫరా అయ్యాయి. యూఎస్‌కు ఎగుమతుల పరంగా టాప్%-%1 సెగ్మెంట్‌గా మొబైల్స్ నిలవడంతోపాటు భారత స్మార్ట్‌ఫోన్ ఎగుమతి రంగానికి ఐఫోన్లు వెన్నెముకగా మారాయి. అయిదేళ్ల క్రితం ఇక్కడి నుంచి యూఎస్‌కు ఎగుమతి అయిన స్మార్ట్‌ఫోన్స్ విలువ రూ.43.6 కోట్లు మాత్రమే. తాజా ఎగుమతి గణాంకాలు యాపిల్ తయారీ సామర్థ్యాలను ప్రతిబింబిస్తోంది. యాపిల్ కీలక సరఫరాదారులైన తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్, పెగాట్రాన్ కార్ప్, భారత్‌కు చెందిన టాటా ఎలక్ట్రానిక్స్ దక్షిణ భారతదేశంలో చురుకుగా ఐఫోన్లను అసెంబుల్ చేస్తున్నాయి. చెన్నైకి సమీపంలోని ఫాక్స్‌కాన్ ఫెసిలిటీ అతిపెద్ద సరఫరాదారుగా నిలుస్తోంది. ఇది భారత ఐఫోన్ ఎగుమతుల్లో సగం సమకూరుస్తోంది. టాటా ఎలక్ట్రానిక్స్ గతేడాది విస్ట్రన్ కార్పొరేషన్ నుంచి అసెంబ్లీ యూనిట్‌ను కొనుగోలు చేసింది. ఏప్రిల్%-%సెప్టెంబర్ కాలంలో కర్ణాటక ఫ్యాక్టరీ నుండి సుమారు రూ.14,280 కోట్ల విలువైన ఐఫోన్లను టాటా ఎలక్ట్రానిక్స్ ఎగుమతి చేసింది.

### కొనసాగుతున్న పెట్టుబడులు..

యాపిల్ భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో కేవలం 7 శాతం లోపు మాత్రమే వాటా కలిగి ఉంది. షావోమీ, ఒప్పో, వివో వంటి చైనీస్ బ్రాండ్లదే ఇక్కడ హవా నడుస్తోంది. అయినప్పటికీ ఆపిల్ దేశీయంగా గణనీయంగా పెట్టుబడులు చేస్తోంది. బెంగుళూరు, పుణేలో కొత్త స్టోర్లతో సహా రిటైల్ ఉనికిని విస్తరించే ప్రణాళికలతో భారత్‌లో యాపిల్ వృద్ధి పథం ఆశాజనకంగా కనిపిస్తోంది. భారత్‌లో యాపిల్ అమ్మకాలు 2030 నాటికి రూ.2,77,200 కోట్లకు చేరవచ్చని మార్కెట్ వర్గాల అంచనా. మధ్యతరగతి వర్గాల్లో పెరుగుతున్న కొనుగోలు శక్తి, సులభతర వాయిదా చెల్లింపుల స్కీములు ఇందుకు కారణంగా తెలుస్తోంది. కఠిన కోవిడ్%-%19 లాక్‌డౌన్‌లు, ఆర్థిక సంక్షోభం కారణంగా మాంద్యంతో చైనాలో యాపిల్ కంపెనీ అనేక సవాళ్లను ఎదుర్కొంది. దేశీయంగా తయారీ సామర్థ్యం పెంచుతున్నప్పటికీ సమీప భవిష్యత్తులో యాపిల్ ప్రధాన మార్కెట్‌గా చైనాను అధిగమించే అవకాశం భారత్‌కు లేదు. మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో యాపిల్ భారత్‌లో రూ.1,17,600 కోట్ల విలువైన ఐఫోన్లను అసెంబుల్ చేసింది. ఉత్పత్తి సామర్థ్యాలను రెట్టింపు చేసింది.

క్రైమ్ మిర్రర్
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

## సెమీఫైనల్లో సాకేత్ -రామ్ జోడీ



హైదరాబాద్: సియోల్ ఓపెన్ ఏటీపీ-100 చాలెంజర్ టెన్నిస్ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ ప్లేయర్ సాకేత్ మైనేని-రామ్‌కుమార్ రామనాథన్ (భారత్) జోడీ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. దక్షిణ కొరియాలో జరుగుతున్న ఈ టోర్నీలో పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సాకేత్-రామ్‌కుమార్ జంట 6%-3, 6-1తో యోంగ్ సియోక్ జియోంగ్-యుసంగ్ పార్క్ (దక్షిణ కొరియా) జోడీపై గెలిచింది. 59 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సాకేత్%-%రామ్ జంట నాలుగు ఏస్‌లు సంధించి, ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగు సార్లు బ్రేక్ చేసింది. నేడు జరిగే సెమీఫైనల్లో జిసుంగ్ నామ్ (దక్షిణ కొరియా)-జోషువా పారిస్ (బ్రిటన్) జంటతో సాకేత్%-%రామ్‌కుమార్ ద్వయం ఆడుతుంది. ఇదే టోర్నీలో ఆడుతున్న హైదరాబాద్ ప్లేయర్ అనిరుధ్ చంద్రశేఖర్ భారత్‌కే చెందిన తన భాగస్వామి నిక్కీ కలియంద పూనాచా జోడీ పోరాటం ముగిసింది. క్వార్టర్ ఫైనల్లో మూడో సీడ్ అనిర్యుద్-నిక్కీ జంట 1-6, 3-6తో జిసుంగ్ నామ్ (దక్షిణ కొరియా)%-%జోషువా పారిస్ (బ్రిటన్) జోడీ చేతిలో ఓడిపోయింది.



## జడేజా పాంచ్ పటాకా

### తొలి రోజు న్యూజిలాండ్ 235 ఆలౌట్

### సుందర్‌కు 4 వికెట్లు భారత్ 86/4

ముంబై : సీనియర్ స్పిన్నర్ రవీంద్ర జడేజా (5/65)తో పాటు యువ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ (4/81) బంతితో మాయ చేయడంతో మూడో టెస్టులో న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో మొదటి రోజు 235 పరుగులకు ఆలౌట్ అయింది. ముంబైలోని వాంఖడే వేదికగా జరుగుతున్న టెస్టులో జడేజా, సుందర్ ధాటికి కివీస్ బ్యాటర్లలో డారెల్ మిచెల్ (82), విల్ యంగ్ (71) మినహా ప్రధాన బ్యాటర్లంతా చేతులెత్తేశారు. స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై భారత స్పిన్ ద్వయం క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టడంతో పర్యాటక జట్టు రెండు సెషన్లలోనే తోకముడిచింది. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన భారత్.. న్యూజిలాండ్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నా చివరి రెండు ఓవర్లలో కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 19 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 86 పరుగులు చేసింది. శుభ్‌మన్ గిల్ (31 నాటౌట్), రిషభ్ పంత్ (1 నాటౌట్) క్రీజులో ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ ఇంకా 149 పరుగులు వెనుకబడి ఉంది.

**జడ్డూ, సుందర్ మాయ**

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్‌కు 4వ ఓవర్లోనే తొలి షాక్ తగిలింది. ఈ సిరీస్‌లో ఫామ్‌లో ఉన్న డెవాన్ కాన్వే (4) ఆకాశ్ దీప్‌కు వికెట్ల ముందు దొరికిపోయాడు. వన్‌డౌన్‌లో వచ్చిన యంగ్.. సారథి లాథమ్ (28)తో కలిసి రెండో వికెట్‌కు 44 పరుగులు జోడించాడు. సుందర్ 16వ ఓవర్లో లాథమ్‌ను ఔట్ చేసి ఈ భాగస్వామ్యాన్ని విడదీశాడు. వాషింగ్టన్ అదే ఊపులో రచిన్ (5)నూ క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఈ క్రమంలో మిచెల్‌తో జతకలిసిన యంగ్.. భారత బౌలర్లను సమర్థవంతంగా అడ్డుకున్నాడు. లంచ్ తర్వాత అర్ధ సెంచరీ పూర్తిచేసుకుని శతకం దిశగా సాగుతున్న యంగ్.. జడేజా 45వ ఓవర్లో స్లిప్స్‌లో రోహిత్‌కు క్యాచ్ ఇవ్వడంతో 87 పరుగుల 4వ వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. జడ్డూ అదే ఓవర్లో బ్లండెల్‌ను డకౌట్ చేసి కివీస్‌ను మరింత కష్టాల్లోకి నెట్టాడు. గ్లెన్ ఫిలిప్స్ (17) కూడా జడ్డూ మాయాజాలానికి బలయ్యాడు. వరుసగా వికెట్లు పడటంతో పాటు కాలునొప్పి వేధిస్తున్నా క్రీజులో నిలిచిన మిచెల్ అర్ధ సెంచరీ తర్వాత సుందర్ బౌలింగ్‌లో బంతిని కట్ చేయబోయి రోహిత్ చేతికి చిక్కాడు.

**'రోకో' మళ్లీ విఫలం**

కివీస్‌ను తక్కువ స్కోరుకే పరిమితం చేసిన భారత్.. చివరిదాకా ఆధిపత్యం చెలాయించినా ఆఖర్లో కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. 7వ ఓవర్లోనే సారథి రోహిత్ శర్మ (18) స్లిప్స్‌లో లాథమ్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. యశస్వీ జైస్వాల్ (30), గిల్ కుదురుకుని భారత స్కోరు వేగాన్ని పెంచారు. కానీ అజాజ్ పటేల్ వేసిన 18వ ఓవర్లో రివర్స్ స్వీప్ చేయబోయిన జైస్వాల్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. నైట్ వాచ్‌మెన్‌గా వచ్చిన మహ్మద్ సిరాజ్ మరుసటి బంతికే డకౌట్ అయ్యాడు. క్రీజులోకి రావడంతోనే ఫోర్ కొట్టిన కోహ్లీ (4) అనవసర పరుగుకు యత్నించి రనౌట్ అయ్యాడు.

# కుర్రాళ్లపై కాసుల వర్షం

## భావి క్రికెటర్లపై భారీగా వెచ్చించిన ఫ్రాంచైజీలు

### అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా ధోనీ

### వేలంలోకి పంత్, శ్రేయస్, రాహుల్

### క్లాసెన్‌కు అత్యధిక ధర



ముంబై : త్వరలో జరుగబోయే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మెగా వేలానికి ముందు ఫ్రాంచైజీలు తాము అట్టిపెట్టుకునే ఆటగాళ్ల (రిటెన్షన్) జాబితాను గురువారం విడుదల చేశాయి. రిటెన్షన్‌లో స్టార్ క్రికెటర్లు భారీ ధర దక్కించుకున్నా చాలా ఫ్రాంచైజీలు యువ క్రికెటర్లపై కాసుల వర్షం కురిపించాయి. యశస్వీ జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, రింకూ సింగ్, రజత్ పాటిదార్ , రవి బిష్ణోయ్, మయాంక్ యాదవ్, తిలక్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్, సాయి సుదర్శన్ వంటి కుర్రాళ్లకు జాక్‌పాట్ దక్కింది. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ఆయా ఫ్రాంచైజీలు ఔత్సాహిక క్రికెటర్లపై కోటానుకోట్లు కుమ్మరించాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ వికెట్ కీపర్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్‌కు అత్యధికంగా రూ. 23 కోట్లు వెచ్చించింది. ఆర్సీబీ మాజీ సారథి విరాట్ కోహ్లీకి భారత ఆటగాళ్లలో మునుపెన్నడూ లేనంతగా ఏకంగా ఆ జట్టు రూ. 21 కోట్లు పెట్టి రిటైన్ చేసుకోగా ముంబైని వీడతాడని ఊహాగానాలు వచ్చినా రోహిత్ శర్మ ఆ జట్టుతోనే కొనసాగనున్నాడు. ఈ సీజన్‌లో దిగ్గజ సారథి మహేంద్రసింగ్ ధోనీ తన కెరీర్‌లో తొలిసారి అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా బరిలోకి దిగనున్నాడు. పంజాబ్ మినహా మిగిలిన జట్లు తమ కోర్ గ్రూప్ ఆటగాళ్లను రిటైన్ చేసుకున్నాయి. రిటెన్షన్ లిస్ట్‌లో లేని ఆటగాళ్లు ఈ నెల చివరివారంలో జరగాల్సి ఉన్న వేలంలో పాల్గొంటారు.

**ఇది తగునా గోయెంకా!**

లక్నో రిటెన్షన్ జాబితా అనంతరం ఆ జట్టు యజమాని సంజీవ్ గొయెంకా చేసిన వ్యాఖ్యలు మరోసారి వివాదాస్పదమయ్యాయి. 'ఆటగాళ్ల ఎంపికలో మేము గెలవాలన్న లక్ష్యంతో ఉన్నవారినే ఎంపికచేశాం. వ్యక్తిగత లక్ష్యాలకు దూరంగా జట్టు విజయం కోసం ఆడేవారికే ప్రాధాన్యతనిచ్చాం' అని చెప్పడం వివాదాస్పదమైంది. కేఎల్ రాహుల్‌ను ఉద్దేశించే గొయెంకా ఆ వ్యాఖ్యలు చేసి ఉంటాడని ఆయనపై నెట్టింట అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అనుమానాలే నిజమై..**

ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్ రైడర్స్‌తో పాటు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ తమ సారథులను వేలానికి వదిలేశాయి. అందరూ ఊహించినట్టుగానే రిషభ్ పంత్, కేఎల్ రాహుల్ వేలంలోకి వస్తుండగా పదేండ్ల సుదీర్ఘ విరామం తర్వాత కోల్‌కతాకు టైటిల్‌ను అందించిన శ్రేయస్ అయ్యర్ కూడా వేలానికి సిద్ధమయ్యాడు. పంత్, రాహుల్, శ్రేయస్‌తో ఆయా జట్ల యాజమాన్యాలు చివరి నిమిషం వరకూ చర్చలు జరిపినా ఫలితం లేకుండాపోయింది. ఈ ముగ్గురూ వేలంలో భారీ ధర దక్కించుకునే అవకాశాలున్నాయి. వయసు రీత్యా ఆర్సీబీ డుప్లెసిస్‌ను రిటైన్ చేసుకోకపోగా కొద్దిరోజుల క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన శిఖర్ ధావన్‌నూ పంజాబ్ వదిలేసుకుంది. గత సీజన్‌లో విఫలమైన మ్యాక్స్‌వెల్, సిరాజ్‌ను ఆర్సీబీ రిటైన్ చేసుకోలేదు. పంజాబ్ ఏ ఒక్క క్యాప్డ్ ప్లేయర్‌నూ రిటైన్ చేసుకోకపోవడం గమనార్హం. ఇద్దర్ని మాత్రమే ఆ జట్టు రిటైన్ చేసుకుంది. రిటెన్షన్ ప్రక్రియ ముగిశాక ఆ జట్టు ఖాతాలో అత్యధికంగా రూ. 110.5 కోట్ల నగదు మిగిలుంది. దాదాపు అన్ని ఫ్రాంచైజీలు ఐదుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోగా ఢిల్లీ నలుగురిని, బెంగళూరు ముగ్గురిని, పంజాబ్ ఇద్దర్ని రిటైన్ చేసుకున్నాయి.

**ఆరెంజ్ ఆర్మీ ఇదే..**

గత సీజన్‌లో ఫైనలిస్టులు సన్‌రైజర్స్ అందరూ అనుకున్నట్టుగానే తమ ప్రధాన ఆటగాళ్లను రిటైన్ చేసుకుంది. రిటెన్షన్‌లో అనూహ్యంగా క్లాసెన్‌పై రూ. 23 కోట్లు వెచ్చించిన హైదరాబాద్.. సారథి పాట్ కమిన్స్‌ను రెండో రిటెన్షన్ (రూ. 18 కోట్లు)గా తీసుకుంది. విధ్వంసక ఓపెనింగ్ ద్వయం అభిషేక్, ట్రావిస్ తలా రూ. 14 కోట్లు కొల్లగొట్టారు. యువ ఆల్‌రౌండర్ నితీశ్‌కు రూ. 6 కోట్లు దక్కాయి..

## రష్మిక జోడీకి నిరాశ



సిడ్నీ: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య డబ్ల్యూ75 మహిళల టెన్నిస్ టోర్నీలో హైదరాబాద్ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మికకు నిరాశ ఎదురైంది. మహిళల డబుల్స్ సెమీఫైనల్లో రష్మిక-వైదేహి చౌదరీ (భారత్) జోడీ 2-6, 0-6తో టాప్ సీడ్ డెస్టనీ%-%మ్యాడిసన్ ఇంగ్లిస్ (ఆస్ట్రేలియా) ద్వయం చేతిలో ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో భారత జోడీ రెండు గేమ్‌లు మాత్రమే గెలిచింది.

### యూ ముంబా మెరుపు విజయం.. మాజీ చాంపియన్‌కు షాక్

హైదరాబాద్: ప్రొ కబడ్డీ లీగ్ పదకొండో సీజన్‌లో యూ ముంబా రెండో విజయం నమోదు చేసింది. జైపూర్ పింక్ పాంథర్స్‌పై 39-37తో గెలుపొందింది. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో గురువారం మాజీ చాంపియన్లు యు ముంబా- జైపూర్ పింక్ పాంథర్స్ తలపడ్డాయి. ఈ ఆద్యంతం హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో యూ ముంబా రెయిడర్ అజిత్ చౌహాన్ (14 పాయింట్లు) సూపర్ టెన్ షోతో అదరగొట్టాడు. మరోవైపు.. పింక్ పాంథర్స్ తరఫున నీరజ్ నర్వాల్ (12 పాయింట్లు) సూపర్ టెన్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అయితే, ఆట తొలి పది నిమిషాల వరకు ఏ జట్టుకు స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. ఇటు జైపూర్, అటు యూ ముంబా రెయిడర్లు, డిఫెండర్లు వరుసగా పాయింట్లు సాధించారు. ఆట మొదలైన పది నిమిషాల అనంతరం 9-9తో ఇరు జట్లు సమంగా నిలిచాయి.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

## ఉచిత బస్సు ప్రయాణంపై కీలక ప్రకటన

### సంక్రాంతి లోపల మహిళలకు బస్సులో ఫ్రీ ప్రయాణం

**నంద్యాల, (క్రైమ్ మిర్రర్):** ఏపీలో మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉచిత బస్సు ప్రయాణంపై రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. దీపం పథకం మొదలుకానున్న నేపథ్యంలో మరో పథకంపై మంత్రి గుడ్ న్యూస్ చెప్పారు. సంక్రాంతి లోపల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని వెల్లడించారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఇప్పటికే పెంచిన పింఛన్లను పంపిణీ



చేస్తున్నామని.. ఇక దీపం పథకాన్ని మొదలు పెడుతున్నామని తెలిపారు. అలాగే సంక్రాంతి లోపల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం చేసే చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఉద్యోగాలు కల్పించేందుకు ఎన్నో పరిశ్రమలు తీసుకొస్తున్నామన్నారు. తల్లికి చెల్లికి న్యాయం చేయలేని జగన్.. చంద్రబాబు ప్రభుత్వంపై మాట్లాడే అర్హత లేదన్నారు. ప్రతిపక్ష హోదా కూడా లేని జగన్ ఎన్ని మాటలు చెప్పినా జనం నమ్మరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా ప్రభుత్వానికి ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉందని తెలిపారు. ప్రతిపక్ష హోదా కూడా దక్కని జగన్ ఏవేవో ఊహించుకొని మాట్లాడుతున్నారన్నారు. రెండు రోజులు ఏపీలో.. ఆరు రోజులు బెంగళూరు ప్యాలెస్‌లో ఉండే జగన్‌కు ప్రజల గురించి ఏం తెలుసు అంటూ మంత్రి బీసీ జానార్ధన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## పేలిన ఉలిగడ్డ.. ఒకరి మృతి

**లక్నో, (క్రైమ్ మిర్రర్):** దీపావళి పండగా సందర్భంగా కొన్నికొన్నిసార్లు కొందరి కుటుంబాల్లో విషాదాలు చోటుచేసుకుంటున్నాయి. బాంబులను పేల్చే సమయంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉంటే వారి కుటుంబాల్లో తీరని విషయాన్ని మిగుల్చుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లాలో ఓ వ్యక్తి దీపావళి పటాకులు విక్రయించడానికి 'ఉల్లిగడ్డ' బాంబులతో మోటారు సైకిల్ పై వెళుతుండగా ఒక దేవాలయం వద్ద గుంతలో పడినప్పుడు ఆ ఉల్లిగడ్డ బాంబులు పేలిపోయాయి. దీంతో ఆ వ్యక్తి మరణించగా, మరో ఐదారుగురు గాయ పడ్డారు. ఈ ఉల్లిగడ్డ బాంబుల్లో ఐఈడీ వంటి పేలుడు పదార్థాలు వాడి ఉంటారని అనుమానాలు ఉన్నాయి. ఈ ఘటన గురువారం మధ్యాహ్నం 12.17 గంటలకు జరిగినట్లు సీసీటీవీ కెమెరా ఫుటేజ్ చూపుతోంది. గాయ పడిన ఆరుగురు వ్యక్తులు జిల్లా కేంద్ర దవాఖానలో చికిత్స పొందుతున్నారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. బాంబు పేలుళ్లతో ఆ ప్రాంతం అంతా పొగ కమ్మేసింది. పేలుడుతో పరిసర ప్రాంతాలు భయానకంగా మారాయి.స్కూటర్ మీద ఉల్లిగడ్డ బాంబులు తీసుకెళ్తున్న వ్యక్తిని సుధాకర్ అని గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


## తూకాకీ తూటాలకు ఇద్దరి బలి

### ఆసుపత్రిలో మరొకరికి చికిత్స

**న్యూడిల్లీ, (క్రైమ్ మిర్రర్):** దీపావళి రోజున దేశ రాజధాని ఢిల్లీలో విషాదకర ఘటన చోటు చేసుకున్నది. షహదారా ప్రాంతంలో తుపాకీ తూటాలకు ఇద్దరు బలయ్యారు. మరో మైనర్ గాయాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఫార్స్ బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి ఈ కాల్పుల ఘటన చోటు చేసుకున్నది. మృతులు ఆకాశ్ (40), రిషబ్ (16) మృతి చెందగా.. క్రిష్ శర్మ (10) గాయపడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. షహదారా ప్రశాంత్ గౌతమ్ మాట్లాడుతూ.. రాత్రి సమయంలో బిహారీ కాలనీలో కాల్పులు జరిగినట్లు పీసీఆర్ కాల్ వచ్చిందన్నారు. సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా.. ఆకాశ్, అతడి మేనల్లుడు రిషబ్, కొడుకు కుమారుడు క్రిష్‌కు గాయాలయ్యాయన్నారు. తీవ్ర గాయాలతో ఆకాశ్, రిషబ్ చనిపోయారని చెప్పారు. ప్రాథమిక విచారణలో ఐదురౌండ్లు క్పాలు జరిగినట్లుగా తేలింది. గుర్తు తెలియని వ్యక్తి తుపాకీ కాల్పులు జరిపే ముందు పాదాలను తాకాడు. ఆ తర్వాత కాల్పులకు పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఆకాశ్ శర్మ పక్కనే ఉన్న రిషబ్, క్రిష్‌కు సైతం తూట గాయాలయ్యాయి. వారిని ఆసుప్రతికి తరలించగా.. ఆకాశ్ శర్మ, రిషబ్ చనిపోయినట్లుగా వైద్యులు ప్రకటించారు. క్రిష్ శర్మ చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, కాల్పులకు కారణాలు తెలియరాలేదు.

## దీపావళి సందర్భంగా గాలిలో తగ్గిన నాణ్యత

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** దేశవ్యాప్తంగా దీపావళి పండుగను అక్టోబర్ 31న ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇదే సమయంలో అనేక ప్రాంతాల్లో ప్రజలు బాణాసంచాను పెద్ద ఎత్తున పేల్చారు. దీంతో అనేక చోట్ల వాయు కాలుష్యం మరింత పెరిగింది. ప్రధానంగా ఢిల్లీతో పాటు



చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్ర స్థాయికి చేరుకుంది. అనేక ప్రాంతాల్లో 350 దాటేసింది. ఢిల్లీలో కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని బాణసంచా కాల్చడం నిషేధించారు. అయినప్పటికీ ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో అనేక మంది బాణాసంచా కాల్చారు. ఈ క్రమంలో ఢిల్లీతోపాటు దాని పరిసర ప్రాంతాల్లో గాలి విషపూరితంగా తయారైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం ఢిల్లీలోని ఆనంద్ విహార్‌లో నవంబర్ 1న ఉదయం 6 గంటలకు గాలి నాణ్యత 395గా ఉండటం విశేషం. ఆనంద్ విహార్, సరితా విహార్‌లలో అత్యధికంగా నమోదైంది. అలీపూర్‌లో సగటు గాలి నాణ్యత 318, అశోక్ విహార్‌లో 359, అయా నగర్‌లో 324, బవానాలో 366, టెర్మినల్ 3లో 339, పురంలో 382, ద్వారక, 371లో, నార్త్ క్యాంపస్ 340, పంజాబీ బాగ్‌లో 380 స్థాయిలో నమోదైంది. ఈ క్రమంలోనే అక్కడి ప్రాంతాల ప్రజలు కళ్ల మంట సమస్యను ఎదుర్కొన్నారు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

**తిరుమల, (క్రైమ్ మిర్రర్):** ఏడుకొండలస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టీబీసీ గెస్ట్‌హౌస్ వరకు భక్తులు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 63,987 మంది భక్తులు దర్శించుకోగా 20,902 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా సమర్పించుకున్న కానుకల ద్వారా శ్రీవారికి రూ. 2.66 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# ఎన్ఆర్ఐలకు అర్థం చెప్పిన మంత్రి లోకేశ్

### లక్షలు పెట్టుకొని ఎన్నికలకు అభినందనీయం

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రెండు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి టిక్కెట్ కొనుక్కొని వచ్చి మరీ ఓటేశారని అభినందించారు. కొందరు ఏడాదిపాటు ఏపీలోనే ఉండి సేవలందించారని మెచ్చుకున్నారు. ఎన్నికల్లో 175కి 175 అన్నవారి ముఖాలు మాడిమసైపోయాయని, ఈ గెలుపు ప్రపంచంలో ఉన్న తెలువారందరిది అని లోకేశ్ అన్నారు. ఈ మేరకు అమెరికాలో గురువారం మాట్లాడారు. ఎన్నారైలు అంటే ఎంతో నమ్మకమైన భారతీయులు అని మంత్రి నారా లోకేశ్ కొత్త అర్థం చెప్పారు. "అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐలు అని అంటారు. కానీ నేను మాత్రం ఎప్పుడూ మిమ్మల్ని ఎంఆర్ఐలు అనే అనుకుంటా. కానీ ఎంఆర్ఐ అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీ జోష్, ఎనర్జీ చూస్తుంటే నేను అట్లాంటాలో ఉన్నానా?. అమలాపురంలో ఉన్నానా? అనే డౌట్ వస్తోంది. మీరు దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రేమిస్తారు. అమెరికాలో ఉన్నా మీ మనసంతా రాష్ట్రం వైపే ఉంటుంది. రాష్ట్రం బాగుండాలి, అభివృద్ధి చెందాలి అని కోరుకుంటారు. అందుకే మీరు మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. సంపాదించిన రూపాయిలో 10 పైసలు సొంతగడ్డకు ఖర్చు పెడుతున్నారు" అని కొనియాడారు. అట్లాంటా సమీపంలోని కుమ్మింగ్‌లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించాను. ఈ సందర్భంగా హెలికాప్టర్ పైనుంచి మంత్రి మీద పూలవర్షం కురిపించి ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకర్తలు అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన



సభలో లోకేశ్ మాట్లాడుతూ.. "ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ ఆశయ సాధనకు తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోంది. గత ప్రభుత్వంలో చేయని తప్పునకు బాబుగారిని జైలులో బంధించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారంతా ఎన్ఆర్ఐలతో సహా రోడ్డెక్కి ఆందోళనలు చేశారు. ఆ సమయంలో మీరు ఇచ్చిన మద్దతు మాకు కొండంత బలాన్నిచ్చింది" అని నారా లోకేశ్ పేర్కొన్నారు.

### రెడ్‌బుక్‌లో రెండో అధ్యాయం మొదలు...

ఇక వారం రోజుల అమెరికా పర్యటనలో రాష్ట్రాన్ని ప్రమోట్ చెయ్యడానికి అవిశ్రాంతంగా ఇన్వెస్టర్స్‌ని కలిశానని లోకేశ్ చెప్పారు. "నిర్విరామంగా ఇన్వెస్టర్లతో సంప్రదింపులు జరిపాను. కానీ ఈ రోజు మిమ్మల్ని చూసిన తరువాత నాకు కిక్ వచ్చింది. ఎన్ఆర్ఐలు కూడా సైకో జగన్ బాధితులే. రెడ్ బుక్‌లో ఒక చాప్టర్ అయిపోయింది. రెండోది ఓపెన్ అయింది. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సహకారంతో త్వరలో మూడో చాప్టర్ తెరవబోతున్నా. అతి పెద్ద వ్యవస్థలో కొన్ని పొరపాట్లు జరుగుతుంటాయి. మా దృష్టికి తెస్తే సరిచేసుకుంటాం. మీకు ఉన్న సమస్యలు కొన్ని నా దృష్టికి తీసుకొచ్చారు. వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తా. తెలుగువారు ప్రపంచాన్ని శాసించేస్థాయికి ఎదగాలన్నది బాబుగారి ఆశయం. ఎన్ఆర్ఐలు ఏపీలో పెట్టుబడి పెట్టండి, మీకు అండగా నిలిచే బాధ్యత నాది. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళ్తాం" అని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు.

## ఎల్ఏసీ వద్ద స్వీట్లు పంచుకున్న సైనికులు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** దీపావళి సందర్భంగా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి పలు సరిహద్దు పాయింట్ల వద్ద భారత, చైనా సైనికులు స్వీట్లు పంచుకున్నారు. తూర్పు లద్దాఖ్‌లోని దెప్సాంగ్, దేమ్‌చుక్ ప్రాంతాల నుంచి సైన్యాల ఉపసంహరణ ప్రక్రియ కొలిక్కి రావడం వల్ల గురువారం ఉదయం మిఠాయిలు



అందించుకున్నారు. ఈ విషయాన్ని ఆర్మీ వర్గాలు తెలిపాయి."దీపావళి సందర్భంగా ఎల్?ఏసీ వెంబడి అనేక సరిహద్దు పాయింట్ల వద్ద భారత్?, చైనా సైనికులు స్వీట్లను ఇచ్చిపుచ్చుకున్నారు. అక్టోబర్? 25న మొదలైన బలగాల ఉపసంహరణ ప్రక్రియ బుధవారంతో పూర్తయ్యింది. పెట్రోలింగ్ విధి విధానాలను ఖరారు చేసేందుకు క్షేత్రస్థాయిలో స్థానిక కమాండర్ల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. వారే పెట్రోలింగ్ పద్ధతులను నిర్ణయిస్తారు" అని ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు, వాస్తవాధీన రేఖ వెంబడి భారత్-చైనా బలగాల ఉపసంహరణ పూర్తయిందని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. ఇంతకు మించిన పురోగతిని భారత్ కోరుకుంటోందని, అందుకు కొంత సమయం పట్టొచ్చని చెప్పారు. వాస్తవాధీన రేఖ వెంబడి కొన్ని ప్రాంతాల్లో ఉన్న వివాదాలను పరిష్కరించుకునేందుకు ఇరు దేశాలు దౌత్య, సైనిక స్థాయిలో చర్చలు జరిపాయని వెల్లడించారు. చాలా విషయాల్లో ఇరు దేశాలు ఏకాభిప్రాయానికి వచ్చాయని తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌లో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2020 జూన్‌లో గల్వాన్ లోయలో ఇరుదేశాల సైన్యాల మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణ నేపథ్యంలో భారత్-చైనా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అప్పటి నుంచి రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ తర్వాత ప్రతిష్టంభనను తొలగించేందుకు ఇరు దేశాల మధ్య పలుమార్లు దౌత్య, కమాండర్ స్థాయి చర్చలు జరిగాయి. వాటి ఫలితంగా ఇప్పటికే కొన్ని ప్రాంతాల నుంచి బలగాలను ఉపసంహరించగా ఘర్షణల కేంద్రమైన దెప్సాంగ్, దేమ్‌చుక్ వద్ద మాత్రం బలగాలు కొనసాగుతూ వచ్చాయి. అలా నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ ఇటీవల వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది.

## బతికున్న వ్యక్తిని పోస్టుమార్టానికి తీసుకెళ్లిన వైద్యులు

### ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరఠ్ మెడికల్ కాలేజీలో ఘటన

**లక్నో, (క్రైమ్ మిర్రర్):** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు మరణించాడనుకుని పోస్టుమార్టం పరీక్షలకు సిద్ధమయ్యారు వైద్యులు.



తీరా స్ట్రెచర్‌పై శవ పరీక్షలు చేసే రూమ్‌లోకి తీసుకెళ్లగా యువకుడు బతికున్నట్లు తేలడం వల్ల అంతా ఒక్కసారిగా షాక్ గురయ్యారు. ఈ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరఠ్ మెడికల్ కాలేజీలో జరిగింది. మేరఠ్‌లోని గోట్కా గ్రామానికి చెందిన షగుణ్ శర్మ తన సోదరుడు ప్రిన్స్‌తో కలిసి బైక్‌పై ఖతౌలీ వైపు వెళ్తున్నాడు. అంతలో వేగంగా వస్తున్న వాహనం షగుణ్ శర్మ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సోదరులిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డుపై వెళ్తున్న వారు అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. దీంతో ఘటనాస్థలికి చేరుకుని అంబులెన్స్ క్షతగాత్రులిద్దర్ని సీహెచ్‌సీకి తరలించింది. అయితే షగుణ్ శర్మ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడం వల్ల అతడిని మేరఠ్ మెడికల్ కాలేజీకి తరలించాలని వైద్యులు సూచించారు. వైద్యుల సూచన మేరకు షగుణ్ శర్మ కుటుంబసభ్యులు అతడిని మేరఠ్ మెడికల్ కాలేజీకి తరలించారు. అక్కడ వైద్యులు షగుణ్‌కు చికిత్స అందించారు. ఆ తర్వాత షగుణ్ చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. పోస్టుమార్టం పరీక్షల కోసం షగుణ్ మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. పంచనామా చేసే వైద్యుడు ఒక్కసారి షగుణ్‌ను పరీక్షించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

### ఒంగోలులో ప్రారంభించిన మంత్రి డోలా

**ఒంగోలు, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఒంగోలులో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి , ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కలెక్టర్ తమీమ్ అన్సారియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. దీపం పథకం కింద రాష్ట్రంలో కోటి 43 లక్షల మంది మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. దీని కోసం సబ్సిడీ కింద ప్రకాశం జిల్లాలో మహిళలకు రూ.41 కోట్లు చెల్లిస్తున్నామని తెలిపారు. సిలిండర్ బుక్ చేసుకున్న 48 గంటల్లో రాయితీ సొమ్ము లబ్దిదారుల ఖాతాలో జమవుతుందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లపై వైసీపీ దుష్ప్రచారం సిగ్గుచేటని మండిపడ్డారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మంత్రి బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు సాగుతోందన్నారు. గత ప్రభుత్వం కంటే సంక్షేమ పథకాలు బాగా చేసి చూపిస్తున్నామన్నారు.

## మహారాష్ట్రలో ఎలాంటి గ్యారంటీలను అమలు చేయడం లేదు

### గ్యారంటీల అమలుతో రాష్ట్రం దివాలే.. మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు, ఏడు అంటూ ఎలాంటి గ్యారంటీలూ ప్రకటించడం లేదని స్పష్టం చేశారు. బడ్జెట్ ఆధారంగా హామీలు ప్రకటించాలని.. లేదంటే రాష్ట్రం దివాలా పరిస్థితికి చేరుతుందని వ్యాఖ్యానించారు. విలేకరులతో ఖర్గే మాట్లాడుతూ..



'త్వరలో జరగబోయే మహారాష్ట్ర ఎన్నికల్లో 5, 6, 10, 20 ఇలా ఏ ఒక్క హామీలను ప్రకటించడం లేదు. బడ్జెట్ ఆధారంగా హామీలు ప్రకటించాలి. లేదంటే రాష్ట్రం దివాలా పరిస్థితికి చేరుతుంది. ప్రణాళికా రహిత విధానం ఆర్థిక ఇబ్బందులకు దారి తీస్తుంది. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే.. భవిష్యత్తు తరాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రోడ్లు వేసేందుకు కూడా డబ్బు లేకపోతే.. ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారు. ప్రభుత్వం విఫలమైతే భవిష్యత్తు తరానికి చెడ్డపేరు తప్ప మరొకటి మిగలదు' అంటూ ఎన్నికల హామీలపై ఖర్గే వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు పలు హామీలను ఇస్తున్న విషయం తెలిసిందే.



# భక్తితో సీత పాత్ర చేస్తున్నా!

'రామాయణ' చిత్రం ద్వారా బాలీవుడ్‌లోకి అరంగేట్రం చేస్తున్నది అగ్ర కథానాయిక సాయిపల్లవి. రణబీర్‌కపూర్ రాముడి పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి నితేష్ తివారి దర్శకుడు. ఈ సినిమాలో సీత పాత్రను పోషించడం అదృష్టంగా భావిస్తున్నానని సాయిపల్లవి ఆనందం వ్యక్తం చేసింది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'చిన్నప్పటి నుంచి రామాయణం వింటూ పెరిగాను. సీతమ్మ పాత్రలో నటించే అవకాశం రావడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నా. నాలోని భయాలన్నింటిని పక్కనబెట్టి సీత పాత్ర కోసం సన్నద్ధమవుతున్నా. ఓ నటిగా కాకుండా భక్తురాలిలా సీత పాత్రలో నటిస్తున్నా. నా కెరీర్‌లో ఇదొక అపురూపమైన చిత్రంగా నిలిచిపోతుంది' అని చెప్పింది.





# ఎన్టీఆర్ ఫ్యామిలీ నుంచి మరో ఎన్టీఆర్

## తెరకు పరిచయం చేస్తున్న వైవిఎస్ చౌదరి

సీతారామరాజు, లాహిరి లాహిరి లాహిరిలో, సీతయ్య లాంటి సినిమాలతో డైరెక్టర్‌గా సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న వైవీఎస్ చౌదరి ఇప్పటికే పలువురు యాక్టర్లను ఇండస్ట్రీకి పరిచయం చేసాడు. తాజాగా సీనియర్ ఎన్టీఆర్ కుటుంబం నుంచి మరో కొత్త నటుడిని అందరికీ పరిచయం చేస్తున్నాడు. దివంగత సీనియర్ ఎన్టీఆర్ కుమారుడు నందమూరి హరికృష్ణ మనవడు (జానకిరామ్ కుమారుడు) నందమూరి తారకరామారావు ఫస్ట్ దర్శన్ వీడియోను వైవీఎస్ చౌదరి షేర్ చేశాడు. ప్రొడక్షన్ నంబర్ 1గా రాబోతున్న ఈ చిత్రాన్ని వైవీఎస్ చౌదరి సతీమణి యలమంచిలి గీత నిర్మిస్తుండటం విశేషం.నందమూరి తారకరామారావు హీరోగా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్టు ఫస్ట్ దర్శన్ వీడియో చెప్పకనే చెబుతోంది. నటుడిగా అందరినీ ఇంప్రెస్ చేసేందుకు యాక్టింగ్, ఫైట్స్‌లో శిక్షణ తీసుకోవడంతోపాటు మేకోవర్ కూడా మార్చుకున్నట్టు తాజా లుక్స్‌తో తెలిసిపోతుంది. ఈ చిత్రానికి లెజెండరీ డైరెక్టర్ ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా.. సాయి మాధవ్ బుర్రా సంభాషణలు సమకూరుస్తున్నారు. చంద్రబోస్ పాటలు అందిస్తున్నాడు. నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై స్పష్టత రావాల్సి ఉంది.తాజాగా వైవిఎస్ చౌదరి ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి ఎన్టీఆర్‌ను పరిచయం చేశారు. దీంతో ఈ అప్‌కమింగ్ హీరోకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అతని ఎంట్రీని స్వాగతిస్తూ .. జూనియర్ ఎన్టీఆర్ ఆల్ ది బెస్ట్ చెబుతూ పోస్ట్ చేశారు. 'రామ్ సినీ ప్రపంచంలోకి నీ మొదటి అడుగుకు అభినందనలు. సినిమా ప్రపంచం నిన్ను ఆదరించడానికి ఎదురుచూస్తోంది. నువ్వు చేసే ప్రతి ప్రాజెక్ట్ విజయం సాధించాలని కోరుకుంటున్నా. ముత్తాత ఎన్టీఆర్, తాత హరికృష్ణ, నాన్న జానకిరామ్‌ల ప్రేమ, ఆశీస్సులు నీకు ఎప్పుడూ ఉంటాయి. నువ్వు ఉన్నత శిఖరాలకు చేరుకుంటావనే నమ్మకం ఉంది. నీ భవిష్యత్తు దేదీప్యమానంగా ఉండాలి మై బాయ్' అంటూ జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. 'డియర్ రామ్.. నీకు శుభాకాంక్షలు. నువ్వు నీ తొలి సినిమాతోనే అందరూ గర్వపడేలా చేస్తావనే నమ్మకం ఉందని కల్యాణ్ రామ్ తెలిపారు. ఇక వాగ్దానం, ప్రతిజ్ఞ, ప్యాషన్.. సీనియర్ ఎన్టీఆర్ ఆశీస్సులతో నందమూరి తారక రామారావు ఇండియన్ సినిమాలోకి పవర్‌ఫుల్ ఎంట్రీ ఇస్తున్నారని వైవీఎస్ చౌదరి తెలిపారు.

# లక్కీ భాస్కర్ ఓ మంచి సందేశాత్మక చిత్రం

## నిర్మాత నాగవంశీ వెల్లడి



దుల్కర్ సల్మాన్, మీనాక్షి చౌదరి జంటగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రం 'లక్కీ భాస్కర్' సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ దీనిని నిర్మించారు. దీపావళి సందర్భంగా అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈనేపథ్యంలో నాగవంశీ సినిమా గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇది తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందని తాము విశ్వసిస్తున్నామన్నారు. కొన్ని సినిమాలు తెరకెక్కించిన తర్వాత ఆనందకరమైన ఫీలింగ్ వస్తుంది. అలాంటి ఓ సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత బాగా తీశామనే ఫీలింగ్ వచ్చింది. అందుకే దీనిపై గట్టి నమ్మకంతో ఉన్నాం. ఈరోజు ప్రీమియర్ వేస్తున్నాం. దర్శకుడు వెంకీ అట్లూరితో మాకు మంచి అనుబంధం ఉంది. ఒక దర్శకుడితో రిలేషన్ సెట్ అయితే హిట్లు, ఎ÷-లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తాం కదా. అదేవిధంగా వెంకీతో నాకు మంచి ఫ్రెండ్‌షిప్ ఉంది. హిట్ లేదా ఎ÷-లాప్ ఏదైనా మా జర్నీ అలాగే కంటిన్యూ అవుతుంది. థ్రిల్లర్ జానర్‌లో ఉండే ఫ్యామిలీ సినిమా ఇది. బ్యాంకింగ్ సెక్టార్‌లో ఉండే లోపాలు వాడుకొని హీరో ఎదిగే క్రమాన్ని దీనిలో చూపించాం. 1980-90లో ముంబయి ఎలా ఉంది? అప్పటి రోజుల్లో బ్యాంక్స్ ఎలా వర్క్ చేశాయి? స్టాక్ మార్కెట్ ఎలా ఉంది? ఇలాంటి విషయాలతో కొత్త ప్రపంచాన్ని సృష్టించాం. సినిమా మొదలైన 15 నిమిషాల్లోనే ప్రేక్షకులు భాస్కర్‌తో కనెక్ట్ అవుతారు. అతడు గెలవాలని కోరుకుంటారు. ఆ విషయంలో నేను గ్యారెంటీ ఇవ్వగలను. డబ్బు సంపాదించాలనిపించినప్పుడు మనిషి ఎంత దూరమైనా వెళ్తాడు అనేది ఈ సినిమా. కంటెంట్‌ను బాగా నమ్మాం. విభిన్నమైన కంటెంట్‌కు కమర్షియల్ హంగులు జోడించాం.



# హిందీలో మరో ఛాన్స్ కొట్టేసిన రష్మిక

దక్షిణాదితోపాటు ఉత్తరాదిలోనూ వరుస చిత్రాలు చేస్తూ కెరీర్‌లో దూసుకెళ్తున్నారు నటి రష్మిక గతేడాది 'యానిమల్'తో విజయాన్ని అందుకున్న ఆమె ప్రస్తుతం చేతినిండా చిత్రాలతో వరుస షూటింగ్స్‌తో గ్యాప్ లేకుండా గడుపుతున్నారు. తాజాగా బాలీవుడ్‌లో మరో ప్రాజెక్ట్ ఓకే చేశారు. 'స్త్రీ', 'బేడియా', 'ముంజ్య' క్రియేటర్స్ దీనిని తెరకెక్కించనున్నారు. విభిన్న కాన్సెప్ట్‌తో రూపుదిద్దుకోనున్న ఈ చిత్రానికి 'థమా' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ రష్మిక తాజాగా ఓ పోస్ట్ పెట్టారు. ఈ యూనివర్స్ ఒక ప్రేమ కథ కోరుకుంటుంది. దురదృష్టవశాత్తూ అది చాలా ఉద్వేగంతో కూడుకున్నదని టీమ్ పేర్కొంది. ఆయుష్మాన్ ఖురానా, నవాజుద్దీన్ సిద్ధిఖీ, పరేశ్ రావల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'ముంజ్య' దర్శకుడు ఆదిత్య సర్పోత్దార్ దీనికి దర్శకత్వం వహించనున్నారు.

# నయనతారపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ



అగ్ర కథానాయిక నయనతార జీవితంపై డాక్యుమెంటరీ ఫిల్మ్ సిద్ధమైంది. ఆమె వృత్తి, వ్యక్తిగత జీవితంపై ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ దీనిని రూపొందించింది. ఇప్పటికే విడుదలైన ప్రోమో సినీప్రియులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈనేపథ్యంలో తాజాగా ఈ డాక్యుమెంటరీకి సంబంధించిన పలు విశేషాలను ఓటీటీ సంస్థ ప్రకటించింది. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. నవంబర్ 18 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. అనుకోకుండా సినిమాల్లోకి అడుగుపెట్టారు నయనతార. కాలేజీ రోజుల్లో ఆమె పార్ట్‌టైమ్ మోడల్‌గా వర్క్ చేశారు. ఓ సందర్భంలో ఆమెను చూసిన దర్శకుడు సత్యన్ అంతికాడ్.. 'మనస్సినక్కరే'లో నటిగా అవకాశం ఇచ్చారు. తొలుత దానిని తిరస్కరించిన ఆమె చివరకు ఓకే చెప్పారు. 2003లో పరిశ్రమలోకి వచ్చిన నయన్.. మలయాళం, తమిళం, తెలుగులో వరుస చిత్రాల్లో యాక్ట్ చేశారు. స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. కెరీర్ పరంగా ఎన్నో అవమానాలు, ఎత్తుపల్లాలు చూశారు. 'నేను రౌడీనే' సమయంలో దర్శకుడు విఘ్నేశ్ శివన్‌తో పరిచయం ఏర్పడింది. కొంతకాలానికి వీరి మధ్య ప్రేమ మొదలైంది. కొన్నేళ్లపాటు ప్రేమించుకున్న నయన్ - విఘ్నేశ్ పెద్దల అంగీకారంతో 2022లో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. నయనతార చిన్నప్పటినుంచి పెళ్లివరకూ సాగే ప్రయాణాన్ని ఈ డాక్యుమెంటరీలో చూపించనున్నారు. పెళ్లి వేడుక డిజిటల్ రైట్స్ కోసం నెట్‌ఫ్లిక్స్ రూ.25 కోట్లు చెల్లించినట్లు సమాచారం. రెండేళ్ల క్రితం దీని ప్రోమో విడుదల చేశారు. నయన గొప్ప నటి మాత్రమే కాదని.. మంచి మనసున్న వ్యక్తి అందులో విఘ్నేశ్ తెలిపారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.